Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక : 311 పేజీలు 8 వెల : 5 శనివారం 12 ఏప్రిల్ 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక

16th ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

**ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...**

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్న విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజీ |
| బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజీ : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/- | ఇన్నర్ పేజీ : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/- | ఫ్రంట్ పేజీ : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

# వైభవంగా ఒంటిమిట్ట కళ్యాణోత్సవం





**పట్టువస్త్రాలు సమర్పించిన చంద్రబాబు దంపతులు**

కడప: వైఎస్సార్ కడప జిల్లా ఒంటిమిట్టలో శ్రీకోదండరామస్వామి కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. వేలాదిగా భక్తులు హాజరై రామయ్య కళ్యాణాన్ని తిలకించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులు ఒంటిమిట్టకు చేరుకొని రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. స్వామివారి కల్యాణం చూసేందుకు భారీ సంఖ్యలో భక్తులు ఒంటిమిట్టకు చేరుకున్నారు. కల్యాణోత్సవం నిర్వహణకు తితిదే, జిల్లా యంత్రాంగం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. 52 ఎకరాల విస్తీర్ణంలో కల్యాణ వేదికను ఏర్పాటు- చేశారు. ఈ వేదికకు ఎదురుగా రెండు వైపులా భక్తులు కూర్చోవడానికి 147 గ్యాలరీలు సిద్ధం చేశారు. భక్తులు కల్యాణాన్ని వీక్షించేందుకు 13 భారీ ఎల్‌ఈడీ తెరలు అమర్చారు.



# భగ్గుమన్న బంగారం ధరలు

మేలిమి బంగారం రూ.96,450కు చేరిక

2వ

# ట్రిపుల్ ఆర్ పనులు వేగవంతం చేయండి

## అధికారులకు సిఎం రేవంత్ ఆదేశం



హైదరాబాద్: రీజినల్ రింగ్ రోడ్డు పనులు వేగవంతం చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఇప్పటికే దీనిపై గతంలో ఇచ్చిన సూచనల ఆధారంగా త్వరగా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. అలాగే ఆర్‌ఆర్‌ఆర్ సమీపంలోనే భవిష్యత్ అవసరాలకు తగినట్లుగా డ్రైపోర్ట్ నిర్మాణానికి రూపకల్పన చేయాలని సూచించారు. ఆర్‌ఆర్‌ఆర్, జాతీయ రహదారులపై సీఎం సమీక్ష నిర్వహించారు.

ప్రత్యేకించి రీజనల్ రింగ్ రోడ్డు, జాతీయ రహదారులపై అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు.ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, శ్రీనివాసరాజు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్-విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణంపై దృష్టి సారించాలని అధికారులకు సీఎం సూచించారు. హైదరాబాద్ మెట్రో విస్తరణపైనా సమీక్షించిన సీఎం.. ఫ్యూచర్ సిటీ- వరకు మెట్రోను విస్తరించాలని నిర్ణయం తీసుకున్నట్లు - చెప్పారు.

ఇందుకోసం ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. మెట్రో రెండో దశ ప్రతిపాదనలు, కేంద్రం అనుమతులపైనా సమీక్షించిన సీఎం.. ఇందుకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలన్నారు.



2వ

# నేడు ఎపి ఇంటర్ ఫలితాల ప్రకటన

అధికారిక వెబ్‌సైట్..

వాట్సాప్‌లో వెల్లడి

ఫలితాలపై సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన లోకేశ్



2వ

# తెలంగాణ తెచ్చుకుందే ఉద్యోగాల కోసం

వరంగల్‌లో మెగా జాబ్ మేళా

ప్రారంభించిన మంత్రులు

త్వరలో అంగన్‌వాడీ ఉద్యోగాల నోటిఫికేషన్

వెల్లడించిన మంత్రి సీతక్క

# పోలీసులపై గోరంట్ల మాధవ్ దాడి

**నాన్ బెయిలబుల్ కేసు నమోదు**

**కోర్టులో హాజరు పర్చిన గుంటూరు పోలీసులు**



**గుంటూరు:** వైసీపీ నేత, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌పై నాన్ బెయిల్‌బుల్ కేసు నమోదు చేశామని గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ వెల్లడించారు. శుక్రవారం గుంటూరులోని ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ సతీష్ కుమార్ విలేకర్లతో మాట్లాడుతూ గోరంట్ల మాధవ్ అరెస్ట్ వివరాలను విశదీకరించారు. వైసీపీ అధినేత మాజీ సీఎం వైఎస్ జగన్ సతీమణి వైఎస్ భారతీపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన కేసులో చేబ్రోలు కిరణ్ కుమార్‌ను అరెస్ట్ చేశామని.. ఆ క్రమంలో పోలీసుల అదుపులో ఉన్న అతడిపై చుట్టగుంట వద్ద గోరంట్ల మాధవ్ దాడికి పాల్పడ్డారని తెలిపారు. అయితే గోరంట్ల మాధవ్.. పోలీసులపై జులుం ప్రదర్శించడమే కాకుండా.. వారి విధులకు సైతం ఆటంకం కలిగించారన్నారు. ఇది నేరపూరిత చర్య అని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ పేర్కొన్నారు. ఈ దాడిలో గోరంట్ల మాధవ్‌తోపాటు మరో ఐదుగురు పాల్గొన్నారని వివరించారు. ఇక ఎస్పీ కార్యాలయం వద్ద సైతం చేబ్రోలు కిరణ్ కుమార్‌పై గోరంట్ల మాధవ్ దాడికి పాల్పడ్డారని ఆయన గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో గోరంట్ల మాధవ్‌పై నాన్ బెయిల్‌బుల్ కేసు నమోదు చేశామని ఎస్పీ వివరించారు. వైఎస్ భారతీపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన చేబ్రోలు కిరణ్ కుమార్‌ను.. అతడి సెల్ ఫోన్ సిగ్నల్ ఆధారంగా అరెస్ చేసి గుంటూరు తీసుకు వచ్చారు.

## మాతృభాషకు విద్యార్థులను దూరం చేయొద్దు

ఎక్స్‌లో పోస్ట్ చేసిన వెంకయ్యనాయుడు



2వ

# అభివృద్ధి..వారసత్వం లక్ష్యంగా పయనం



2వ

2036 ఒలంపిక్స్ కోసం భారత్యత్నం

విపక్షాలది కుటుంబ రాజకీయం

వారికి అభివృద్ధి కన్నా స్వప్రయోజనాలే ముఖ్యం

వారణాసిలో పలు అభివృద్ధి పనులకు మోడీ శ్రీకారం

ఇటీవలి అత్యాచార ఘటనపై అధికారులతో ఆరా

. ప్రతిపక్షాలు 'పరివార్ కా సాథ్ పరివార్ కా వికాస్' అనే విధానాన్ని అనుసరిస్తాయని ప్రధాని పేర్కొన్నారు. కానీ దానికి విరుద్ధంగా తామెప్పుడూ 'సబ్‌కా సాథ్..సబ్‌కా వికాస్' నినాదంతో ముందుకువెళ్తామన్నారు.

# మంగళగిరిలో తొలి ప్రభుత్వ లీప్ పాఠశాల

**అత్యున్నత ప్రమాణాలతో ఏర్పాటు**

**ఇళ్ల పట్టాల పంపిణీలో నారా లోకేశ్ వెల్లడి**



అమరావతి: లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ పేరిట నూతన విద్యా విధానానికి శ్రీకారం చుడుతున్నామని విద్యా, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. అత్యున్నత ప్రమాణాలతో తొలి ప్రభుత్వ లీప్ పాఠశాలను మంగళగిరిలో ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. ఎన్డీఏ కూటమి ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని ఓ క్రమపద్ధతిలో నెరవేరుస్తోందని అన్నారు. ఇచ్చిన ప్రతీ హామీ నిలబెట్టుకుంటామని మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. మంగళగిరికి మంజూరైన ఆంధ్రప్రదేశ్‌లో తొలి వందపడకల ప్రభుత్వ ఆస్పత్రికి 13వ తేదీన శంకుస్థాపన చేస్తున్నామని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. ప్రతిపక్షంలో ఉండగానే మంగళగిరి కోసం సొంత ఖర్చులతో 26 సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తే... అధికారంలో ఉండగా ఇంకెంత చేయగలనో ఆలోచించాలని అన్నారు. మంగళగిరిలో పోటీ చేయాలని 2019లో తీసుకున్న నిర్ణయం తన జీవితాన్నే మార్చేసిందని చెప్పారు. మంగళగిరిలో నాల్గో రోజు 'మన ఇల్లు-మన లోకేష్' కార్యక్రమం చేపట్టారు. పేదలకు మంత్రి నారా లోకేష్ శాశ్వత ఇంటి పట్టాలు అందజేస్తున్నారు. రత్నాల చెరువుకు చెందిన 600 మందికి, తాడేపల్లిలోని మహానాడు ప్రాంతానికి చెందిన 430 మంది పేదలకు శాశ్వత పట్టాలు పంపిణీ చేశారు. మొత్తం 1030 పేద కుటుంబాలకు శాశ్వత ఇంటి పట్టాలను మంత్రి నారా లోకేష్ పంపిణీ చేశారు.

## మాతృభాషకు విద్యార్థులను దూరం చేయొద్దు

హైదరాబాద్:తెలంగాణలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ద్వితీయ భాషగా సంస్కృతం అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు వచ్చిన వార్తలు విని విచారించానని మాజీ
ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. మార్కుల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకుంటే మాత్రం పునరాలోచన చేయాలని కోరారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు.
విద్యార్థులను మన మాతృభాషకు దూరం చేయడం మంచిది కాదు. సంస్కృతాన్ని బోధించడంలో తప్పు లేదు.. అదే సమయంలో మనదైన సంస్కృతిని అందిపుచ్చుకునే దిశగా అమ్మ భాష ఆలంబనగా నిలుస్తుంది. అందుకే జాతీయ విద్యావిధానం - 2020 సైతం దానికి ప్రాధాన్యత ఇచ్చింది. ఈ స్ఫూర్తిని అందిపుచ్చుకుని, విద్యార్థులను మాతృభాషకు మరింత చేరువ చేసే దిశగా తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆకాంక్షిస్తున్నానని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు.

## నేడు ఎపి ఇంటర్ ఫలితాల ప్రకటన

అమరావతి: ఏపీలో శనివారం ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలు విడుదల కానున్నాయి. ఈ మేరకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. శనివారం ఉదయం 11 గంటలకు ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాల పరీక్షల ఫలితాలు విడుదల చేస్తామన్నారు. విద్యార్థుల తమ ఫలితాలను ఆన్‌లైన్‌లో చూసుకోవచ్చునని తెలిపారు. మన మిత్ర వాట్స్ యాప్ నంబర్‌కు 9552300009లో కూడా ఫలితాలు తెలుసుకోవచ్చునని చెప్పారు. అందరికి మంచి ఫలితాలు రావాలని కోరుకుంటూ మంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు చెప్పారు. కాగా ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు మార్చి1న ప్రారంభం అయ్యాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించారు.మార్చి 20వ తేదీ వరకు పరీక్షలు జరిగాయి. ఇప్పటికే ఇంటర్ పరీక్షల మూల్యాంకనం వేగంగా కొనసాంది. ఏప్రిల్ 6 నాటికి మూల్యాంకనం పూర్తి చేశారు. ఆ తర్వాత ఫలితాలను కంప్యూటరీకరణ చేసేందుకు 5-6 రోజుల సమయం పట్టింది. తొలిరోజు మొదటి సంవత్సరం విద్యార్థులకు ద్వితీయ భాషపై పరీక్ష నిర్వహించారు. ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాల విద్యార్థులకు రోజు మార్చి రోజు పరీక్షలు జరిగాయి. ఈ క్రమంలో అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా 1,535 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. 10.58 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమేరాలు ఏర్పాటు- చేసి ఆన్‌లైన్‌లో ఉన్నతాధికారుల కార్యాలయాలకు అనుసంధానం చేశారు. పరీక్షా కేంద్రాలను 'నో మొబైల్ జోన్'గా ప్రకటించారు. ఈ సంవత్సరం -టెన్త్, ఇంటర్ హాల్‌టికెట్లు- విడుదల చేసినట్టుగానే వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఫలితాలు కూడా విడుదల చేసేందుకు సన్నాహాలు చేశారు. అధికారిక వెబ్‌సైట్ ద్వారా విద్యార్థులు తమ ఫలితాలను చూసుకోవచ్చు. ఇకపోతే తెలంగాణలో ఇంటర్ పరీక్షలు మార్చి 5న మొదలై 25వ తేదీతో ముగిసాయి. ప్రస్తుతం మూల్యాంకన పక్రియ వేగంగా కొనసాగుతోంది. ఏప్రిల్ చివరి వారంలో ఫలితాలు విడుదల చేయనున్నట్లు- తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా మండలి అధికారిక వర్గాల సమాచారం.

## పదేళ్లలో తెలంగాణను లూటీ చేసిన కెసిఆర్ కుటుంబం

**హైదరాబాద్:** ఫార్ములా ఈ రేసు కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏదో ఒక రోజు అరెస్ట్ కాక తప్పదని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్ గాంధీ భవన్‌లో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ దోపిడీని భరించ లేకనే కాంగ్రెస్ పార్టీని తెలంగాణ ప్రజలు గెలిపించారన్నారు. గత పదేండ్లలో జరిగిన భూ దోపిడీపై విచారణ జరపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తానని ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కేసీఆర్ కుటుంబంపై సీబీఐతో విచారణ జరపాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. హెచ్‌సీయూ అంశానికి కేటీఆర్ అరెస్ట్‌కు లింక్ పెట్టడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. కేటీఆర్ మాట్లాడే మాటలకు చిన్న పిల్లలు సైతం నవ్వుకుంటున్నారన్నారు. పదేండ్లలో భూ దోపిడి చర్చకు సిద్ధమా?.. దమ్ము ధైర్యముంటే చర్చకు రండంటూ కేటీఆర్‌కు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా సవాల్ విసిరారు. కరప్షన్‌కి కేరాఫ్ అడ్రస్ కేసీఆర్ కుటుంబమని ఆయన అభివర్ణించారు. లిక్కర్ స్కాం చేసింది కూడా కేసీఆర్ కుటుంబమేనని ఆయన గుర్తు చేశారు. అడ్డమైన వాళ్లు వచ్చి మాట్లాడుతున్నారని.. ఈ మాటలను నమ్మకండంటూ తెలంగాణ ప్రజలకు పీసీసీ చీఫ్ సూచించారు. కేటీఆర్ ఇంతగా దిగజారుతాడా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. చాలా తక్కువ సమయంలో అత్యంత ఎక్కువ ధనం దోపిడి చేసింది కేసీఆర్ కుటుంబమేనని ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ గుర్తు చేశారు. బిల్లీ రావుతో కేటీఆర్ ఒప్పందం చేసుకున్నాడని పేర్కొన్నారు. కేటీఆర్ గుంటూరులో ఏం చదువు నేర్చుకున్నాడో అర్థం కావడం లేదన్నారు. సగం సగం తెలుసుకొని రాజకీయ లబ్ది కోసం కేటీఆర్ మాట్లాడుతారంటూ ఎద్దేవా చేశారు. బీసీ కుల గణన వల్ల బీఆర్ఎస్ పార్టీలో వణుకు పుట్టిందన్నారు. బీఆర్ఎస్ పదేండ్లలో ఎన్నివేల ఎకరాలను కొల్లగొట్టారో తెలియదా? అంటూ ఆ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు.రైతులు బాగు పడుతుంటే
కేటీఆర్‌కి కడుపు నొప్పి వస్తోందని ఎద్దేవా చేశారు. ఏఐ టెక్నాలజీతో వీడియోలు చేయించి తప్పుడు సంకేతాలు ప్రజల్లోకి పంపారంటూ బీఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు. తెలంగాణకి ఉద్యోగాలు రాకూడదా? అంటూ బీఆర్ఎస్ నేతలు సూటిగా ప్రశ్నించారు.

## గోవధ శాలగా మారిన ఎస్వీ గోశాల

తిరుపతి: ఎస్వీ గోశాల గోవధ శాలగా మారింది.. ఇది సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసిన పాపమే అంటూ టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తిరుపతిలోమీడియాతో మాట్లాడిన ఆయన.. గోవులు దేవుళ్లతో సమానం.. టిటిడి ఆధ్వర్యంలో నడుస్తున్న ఎస్వీ గోశాలలో గోవులు దారుణంగా చనిపోతున్నాయి.. వెంకటేశ్వర స్వామికి ప్రీతికరమైనది గోమాత.. హిందూ ధర్మ పరిరక్షణ ధ్యేయం అంటున్న ఎన్డీఏ ప్రభుత్వంలో వందకు పైగా గోవులు చనిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.. టిటిడి అధ్వర్యంలో నడుస్తున్న ఎస్వీ గోశాలలో గత మూడు నెలలుగా వందకుపైగా ఆవులు చనిపోతున్నా.. పట్టించుకోకుండా ఉన్నారు.. ఎస్వీ గోశాలలో గోవులను దుస్థితి దారుణంగా ఉంది. వందకు పైగా ఆవులు చనిపోయాయి.. ఆ లెక్కలు, ఆవుల మృతి బయటకు రాకుండా చూశారు.. కనీసం పోస్టు మార్టం లేకుండా గుట్టుచప్పుడు కాకుండా తరలించారు. ఈ మహాపాపం టిటిడిది, ప్రభుత్వానిది కాదా అని నిలదీశారు. గోశాలపై పర్యవేక్షణలో అధికారి లేకపోవడం తోనే ఈ దుస్థితికి కారణం అన్నారు కరుణాకర్‌రెడ్డి.. గోవుల మరణాలపై విచారణ జరిపించాలని డిమాండ్
చేసిన ఆయన.. ఎస్వీ గోశాల నుండి తిరుమలకు పాలు వెళ్తాయి.. స్వామి వారికి నైవేద్యంగా వెన్న ఇక్కడ నుండి ఇస్తారు.. వైసీపీ పాలనలో గుజరాత్, రాజస్థాన్ సహా ఇతర రాష్ట్రాల నుండి ఆవులను తీసుకోచ్చి స్వామి వారి సేవలు అందించాం.. 580 ఆవులను మా ప్రభుత్వంలో తీసుకొచ్చాం... వైసిపి పాలనలో 1500 లీటర్ల పాలు తిరుమలకు రోజు అందించాం.. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఐదు వందల లీటర్ల పాలు తిరుమలకు వెళ్లడం లేదని విమర్శించారు.. అయితే, పవన్ కల్యాణ్, చంద్రబాబు.. జగన్ పై అసత్య ప్రచారం చేశారు.. కానీ, హిందు ధర్మాన్ని కాపాడింది జగన్.. కూటమి ప్రభుత్వం టిటిడి ఎస్వీ గోశాలనే రక్షించలేకపోయారు.. అక్కడి అధికారుల నిర్లక్ష్యంతోనే గోవులను చనిపోయాయి... ఇప్పటి వరకు టీ-టీ-డీ జేఈవో, సీవీ ఎస్వీ సహా ఇతర అధికారులను నియమించలేదు... తొక్కిసలాట ఘటనలో ఏమాత్రం సంబంధం లేని ఎస్వీ గోశాల డైరెక్టర్ హరినాథ్ రెడ్డి కావాలనే సస్పెండ్ చేసి.. ఇప్పుడు గోవుల మృతికి చంద్రబాబు కారణం అయ్యారని దుయ్యబట్టారు..

# అభివృద్ధి..వారసత్వం లక్ష్యంగా పయనం



వారణాసి: భారత్ అభివృద్ధి, వారసత్వం అనే రెండింటితో ముందుకువెళ్తోందని ప్రధాని మోడీ అన్నారు. 2036లో నిర్వహించనున్న ఒలింపిక్స్‌కు భారత్ ఆతిథ్యం ఇవ్వాలని అనుకుంటుందని.. అందుకు అనుమతి తీసుకోవడానికి అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. తన సొంత నియోజకవర్గమైన కాశీ ఎప్పటికీ తనదేనని.. తాను కాశీకి చెందినవాడినని మోదీ పేర్కొన్నారు.
శుక్రవారం ఆయన తన సొంత నియోజకవర్గం వారణాసిలో పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అలాగే ప్రధాని నరేంద్ర మోదీ మరోమారు ప్రతిపక్షాలపై విరుచుకు పడ్డారు. ప్రతిపక్ష పార్టీలు అధికార కాంక్షతో కుటుంబ ప్రయోజనాలపై మాత్రమే దృష్టి సారిస్తున్నాయని విమర్శించారు. కానీ తమ పార్టీ ఎటువంటి పదవీ కాంక్ష లేకుండా సమ్మిళిత అభివృద్ధి ఇతివృత్తంగా ముందుకుసాగుతోందని అన్నారు. ఎన్డీఏ కూటమి నేతలంతా ప్రతి ఒక్క పౌరుడి అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నారని పేర్కొన్నారు. ఫులే దంపతులను ఆదర్శంగా తీసుకొని తాము మహిళల విద్య, అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. వారణాసిలో రూ.3,880 కోట్ల విలువైన 44 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన ప్రధాని అక్కడి వారినుద్దేశించి ప్రసంగించారు. ప్రతిపక్షాలు 'పరివార్ కా సాథ్ పరివార్ కా వికాస్' అనే విధానాన్ని అనుసరిస్తాయని ప్రధాని పేర్కొన్నారు. కానీ దానికి విరుద్ధంగా తామెప్పుడూ 'సబ్‌కా సాథ్..సబ్‌కా వికాస్' నినాదంతో ముందుకువెళ్తామన్నారు. ప్రస్తుతం ప్రారంభించిన ప్రాజెక్టుల్లో కూడా గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేశామని అన్నారు. వాటిలో 130 తాగునీటి ప్రాజెక్టులు, నాలుగు గ్రామీణ రోడ్లు, 100 కొత్త అంగన్‌వాడీ కేంద్రాలు, 356 గ్రంథాలయాలు, పాలిటెక్నిక్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉన్నాయని ప్రధాని తెలిపారు. గతంలో పూర్వాంచల్‌లో ఆరోగ్య సౌకర్యాలు తక్కువగా ఉండేవని, కానీ నేడు కాశీ పూర్వాంచల్‌కు ఆరోగ్య రాజధానిగా మారుతోందని ప్రధాని అన్నారు. 70 ఏళ్లు దాటిన ముగ్గురు లబ్ధిదారులకు ఆయుష్మాన్ కార్డులను అందజేశారు. ఇదిలావుంటే వారణాసిలో చోటుచేసుకున్న దారుణ సామూహిక అత్యాచార ఘటన దిగ్భ్రాంతికి గురిచేసింది. 6 రోజుల్లో 23 మంది వ్యక్తులు.. 19 ఏళ్ల యువతిపై అత్యాచారానికి పాల్పడిన అమానవీయ ఘటన ఇటీవల వెలుగుచూసిన సంగతి తెలిసిందే. ఇది ప్రధాని మోదీ దృష్టికి చేరడంతో ఆయన ఆరా తీశారు. శుక్రవారం వారణాసి కలెక్టర్, పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మోదీ వారణాసిలో పర్యటించిన సందర్భంగా ఇటీవల జరిగిన అత్యాచార ఘటన గురించి జిల్లా మేజిస్ట్రేట్, పోలీస్ కమిషనర్, డివిజినల్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. మార్చి 29వ తేదీన బాధిత యువతి కొంతమంది స్నేహితులతో కలిసి బయటకు వెళ్లింది. ఆమె తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో సామూహిక అత్యాచారం గురించి వెలుగులోకి వచ్చింది. పోలీసులకు ఆ యువతి వెల్లడించిన వివరాల ప్రకారం.. కొందరు యువకులు తనను పలు హోటళ్లకు, హుక్కా బార్లకు తిప్పుతూ అత్యాచారానికి పాల్పడ్డారని చెప్పింది. దర్యాప్తు జరిపిన పోలీసులు తొమ్మిది మందిని అరెస్టు చేశారు. కోర్టు వారిని జ్యుడీషియల్ కస్టడీకి పంపింది.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో భారీ కుంభకోణాలు

**హైదరాబాద్:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం, విధ్వంసం, దృష్టి మళ్లించడం అనే 3డీ మంత్రంతో పాలన చేస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రేవంత్ ప్రభుత్వం ఆర్థిక నేరానికి తెరలేపిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో భారీ కుంభకోణాలు జరుగు తున్నాయని చెప్పారు. కంచ గచ్చిబౌలిలో జరిగిన పర్యావరణ విధ్వంసాన్ని చూసి దేశం మొత్తం విస్తుపోయిందన్నారు. ఆ 400 ఎకరాలు అటవీ భూమేనని, సుప్రీంకోర్టు తీర్పుల ఆధారంగా ఆ విషయాన్ని చెబుతున్నానని స్పష్టం చేశారు. హెచ్‌సీయూ భూముల వెనుక 10 వేల కోట్ల ఆర్థిక కుంభకోణం ఉందన్నారు. కుంభకోణానికి కర్త, కర్మ, క్రియ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటూ ఆరోపించారు. మహాత్మా జ్యోతిబా ఫూలే జయంతి సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి అన్నీ తెలిసే భారీ ఆర్థిక నేరానికి పాల్పడ్డారని మండిపడ్డారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంతో దేశం మొత్తం



తెలంగాణ వైపు చూస్తోందన్నారు. ఒక బీజేపీ ఎంపీ సహకారంతో ఈ స్కామ్ చేస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంలో ట్రస్ట్ ఎడ్వైజర్స్ ఇన్వెస్ట్మెంట్ అనే కంపెనీ రేవంత్ రెడ్డికి బ్రోకరిజం చేసిందన్నారు. అందుకు గాను .. సదరు
కంపెనీకి రూ.170 కోట్లు లంచం ఇచ్చారన్నారు. సుప్రీంకోర్టు తీర్పులు, ఆర్బీఐ గైడ్‌లైన్సులను తుంగలో తొక్కారని చెప్పారు. అటవీ భూమిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం తాకట్టు పెట్టిందన్నారు. అటవీ భూమిని తాకట్టు పెట్టడం, అమ్మే అధికారం ప్రభుత్వానికి కూడా లేదన్నారు. వాల్టా, ఫారెస్టు చట్టాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఉల్లంఘించింది. బీజేపీ ఎంపీ సారథ్యంలోనే బ్రోకరేట్ కంపెనీ తీసుకొచ్చారు. ఆ ఎంపీకి రేవంత్ అనుచితి లబ్ధి చేకూరుస్తున్నారు. త్వరలోనే ఆ బీజేపీ ఎంపీ ఎవరో చెబుతానన్నారు. ఈ వ్యవహారంపై కేంద్ర దర్యాప్తు సంస్థలకు లేఖ రాస్తున్నట్లు వెల్లడించారు. కేంద్రం, ఆర్బీఐ, సీబీఐ, సెబీ, ఎస్ఎఫ్ఐవో దర్యాప్తు చేయాలని కోరుతున్నాం. 400 ఎకరాలకు టీ-జీఐఐసీకి యజమాని కాదు. తమది కాని భూమిని టీ-జీఐఐసీ తాకట్టు- పెట్టింది. మోసపూరిత భూమిని తాకట్టు పెట్టుకుని బ్యాంకు రుణం ఇచ్చింది. 400 ఎకరాల భూమి విలువ రూ.5,239 కోట్లు- అని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖ చెబుతున్నది. అదే భూమి విలువ రూ.30 వేల కోట్లు- అని రెవెన్యూ శాఖ చెప్పింది. లేని భూమి ఉన్నట్లు చూపి లోన్ తీసుకోవాలని చూశారు. భయంకరమైన ఆర్థిక దోపిడీకి రేవంత్ రెడ్డి పాల్పడుతున్నారు. తమది కాని భూమిని టీ-జీఐఐసీ ఎలా తాకట్టు పెడ్తుందని కెటిఆర్ ప్రశ్నించారు. ప్రధానమంత్రి, కేంద్ర ఆర్థికమంత్రికి తెలియకుండా ఈ వ్యవహారం జరిగిందన్నారు. కేంద్రానికి చిత్తశుద్ధి ఉంటే వెంటేనే సీవీసీ, సీబీఐ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కేంద్రం స్పందించకుంటే కాంగ్రెస్, బీజేపీ మధ్య ఒప్పందం ఉన్నట్లే అంటూ వ్యాఖ్యలు చేశారు. ఆర్బీఐ నిబంధనలు పాటించకుండా.. 10వేల కోట్లు తెచ్చారన్నారు. లిటిగేషన్ భూమికి ఐసీఐసీఐ బ్యాంకు ఎలా లోన్ ఇచ్చిందని ప్రశ్నించారు. ఫీల్డ్ విజిట్ చేయకుండానే బ్రోకర్ ఆధారంగా బ్యాంక్ ప్రభుత్వానికి రుణం ఇచ్చిందని కేటీఆర్ పేర్కొన్నారు.



# తహవ్వుర్ హుస్సేన్ రాణాను అప్పగించడం

న్యూఢిల్లీ: ప్రపంచాన్ని వణికించిన ముంబయి ఉగ్రదాడి ప్రధాన కుట్రదారుల్లో ఒకడైన తహవ్వుర్ హుస్సేన్ రాణాను ఎట్టకేలకు భారత్‌కు తీసుకుని రావడం ఓ రకంగా భారత్ దౌత్య విజయంగా చెప్పుకోవాలి. వివిధ దేశాలతో దౌత్యపరంగా అనుసరిస్తున్న వ్యవహారాలను గమనించినప్పుడు రాణాను
అమెరికా అప్పగించడం అన్నది ఓ రకంగా మోడీ దౌత్య విజయంగానే చూడాలి. అలాగే ఎన్ఐఎ చేసిన కృషి కూడా తక్కువేం కాదు. ఈ కారణంగానే రాణను అమెరికా అప్పగించడంతో భారత్‌కు తీసుకొచ్చారు. ప్రస్తుతం అతడు ఎన్ఐఏ కస్టడీలో ఉన్నాడు. ఈ పరిణామాల నేపథ్యంలో తహవ్వుర్ రాణా కేసుకు సంబంధించి గతంలో ప్రధాని మోదీ చేసిన ఓ ట్వీట్ ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.
14 ఏళ్ల క్రితం చేసిన ఆ పోస్ట్‌లో రాణా కేసును ఉద్దేశిస్తూ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ దౌత్య విధానాలను మోదీ తీవ్రంగా విమర్శించారు. 2011లో ఈ కేసుపై అమెరికా కోర్టు కీలక తీర్పు వెలువరించింది. ముంబయి దాడుల్లో రాణా ప్రత్యక్ష పాత్ర లేదని తేల్చింది. అయితే, ఆ ఘటనకు కారణమైన ఉగ్ర సంస్థకు అండగా నిలిచాడన్న అభియోగాలపై అతడిని దోషిగా తేల్చింది. ఈ తీర్పుపై 2011 జూన్ 10న ప్రధాని మోదీ ట్విటర్ వేదికగా స్పందించారు. ముంబయి దాడుల ఘటనలో తహవ్వుర్ రాణాను అమాయకుడని యూఎస్ ప్రకటించడం.. భారత సార్వభౌమత్వాన్ని అవమానించడమే. మన దేశ విదేశాంగ విధానానికి ఇది భారీ ఎదురుదెబ్బ అని మోదీ ఆనాటి పోస్ట్‌లో రాసుకొచ్చారు. అప్పుడాయన గుజరాత్ సిఎంగా ఉన్నారు. ప్రస్తుతం రాణా అప్పగింత నేపథ్యంలో ఈ పోస్ట్‌ను నెటిజన్లు షేర్ చేస్తూ.. ప్రధాని దౌత్య విధానాలను కొనియాడుతున్నారు. తహవ్వుర్ రాణాను తీసుకురావడంలో కేంద్ర ప్రభుత్వం భారీ విజయాన్ని సాధించిందని ప్రశంసిస్తున్నారు. ఇకపోతే రాణా అప్పగింతపై అమెరికా స్పందించింది. ఉగ్రదాడుల బాధ్యులకు తగిన శిక్ష పడేలా భారత్ చేస్తున్న ప్రతి పనికి సుదీర్ఘకాలంగా అమెరికా మద్దతు అందిస్తూ వస్తోంది. ప్రపంచవ్యాప్తంగా పెను సమస్యగా మారిన ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో ఈ రెండు దేశాలు కలిసి పని చేస్తున్నాయి. ఆ నిబద్ధతను చాటిచెబుతూ తహవ్వుర్ రాణాను అప్పగించాం అని అమెరికా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి టమ్మీ బ్రూస్ వెల్లడించారు. అమెరికాలోని లాస్ ఏంజెలెస్ నుంచి తహవ్వుర్ రాణాను అత్యంత కట్టుదిట్టమైన భద్రత నడుమ ప్రత్యేక విమానంలో గురువారం దిల్లీకి తీసుకొచ్చారు. అనంతరం పటియాల హౌస్ కోర్టులో హాజరుపర్చారు. దీనిపై కోర్టు విచారణ జరిపి రాణాను 18 రోజుల ఎన్ఐఏ కస్టడీకి అప్పగించింది. ఇప్పుడు కస్టడీలో రాణాను ప్రశ్నించడం ద్వారా వివరాలు రాబట్టనున్నారు. ప్రధాని మోదీ ఫిబ్రవరిలో అమెరికా వెళ్లినప్పుడే రాణా అప్పగింతకు మార్గం సుగమమైంది. 14న మోదీతో జరిగిన సమావేశానంతరం సంయుక్త మీడియా సమావేశంలో ట్రంప్ ఈ విషయాన్ని ప్రకటించారు. భారత్, అమెరికాల మధ్య నేరస్థుల అప్పగింత ఒప్పందం ఉండటంతో రాణాను అగ్రరాజ్యం కస్టడీలో ఉంచింది. అతడి అప్పగింతపై అన్ని కోర్టుల్లో ఎన్ఐఏ విజయం సాధించడంతో తరలింపు సాకారమైంది. రాణాను భారత్‌కు అప్పగించాలని 2023 మే 16వ తేదీన సెంట్రల్ డిస్ట్రిక్ట్ ఆఫ్ కాలిఫోర్నియా జిల్లా కోర్టు ఆదేశాలిచ్చింది. దానిని నైన్త్ సర్క్యూట్ కోర్టులో పలు లిటిగేషన్లద్వారా అతడు సవాలు చేశాడు. వాటన్నింటినీ కోర్టు తిరస్కరించింది. అనంతరం రిట్ ఆఫ్ సర్టియోరరితోపాటు హెబియస్ పిటిషన్లను,
అత్యవసర అప్పీళ్లను యూఎస్ సుప్రీంకోర్టులో రాణా దాఖలు చేశాడు. వాటిని సుప్రీంకోర్టు
ఇటీవల తిరస్కరించడంతో అతడి అప్పగింతకు మార్గం సుగమమైంది. రెండు దేశాల మధ్య ఒప్పందం కారణంగా భారత్ సరెండర్ వారెంట్‌ను పొందడంతో రాణాను తరలించడం ప్రారంభమైంది. చివరకు అతడిని భారత్‌కు తీసుకొచ్చి భారత్ భారీ విజయం సాధించింది. తహవ్వుర్ రాణాను దేశానికి తీసుకు రావడాన్ని అతి పెద్ద దౌత్య విజయంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ఇది మోదీ ప్రభుత్వ దౌత్య నైపుణ్యాన్ని, న్యాయంపై నిబద్ధతను తెలియజేస్తుందని షా పేర్కొన్నారు.



## తెలంగాణ తెచ్చుకుందే ఉగ్యోగాల కోసం

వరంగల్: తెలంగాణ తెచ్చుకుంది ఉద్యోగాల కోసమేనని మంత్రి సీతక్క తెలిపారు. వరంగల్ ఎంకే నాయుడు కన్వెన్షన్‌లో శుక్రవారం మెగా జాబ్‌మేళా నిర్వహించగా, మంత్రులు సీతక్క, కొండా సురేఖ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు. మెగా జాబ్‌మేళాకు భారీ స్పందన వచ్చిందని అన్నారు. భారీ సంఖ్యలో నిరుద్యోగులు తరలివచ్చారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 60వేల ఉద్యోగాలు ఇచ్చిందని గుర్తుచేశారు. త్వరలో అంగన్‌వాడీ ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేస్తామని తెలిపారు. ఇలాంటి జాబ్‌మేళాను నిరుద్యోగులు ఉపయోగించుకోవాలని సూచించారు. అవకాశాలు వస్తే వాటిని వదులుకోవద్దని అన్నారు. తల్లిదండ్రులకు భరోసా కల్పించాలని చెప్పారు. సొంత ఊరు దాటితేనే.. భవిష్యత్తు బంగారం అవుతుందని మంత్రి సీతక్క తెలిపారు.60 కంపెనీల ద్వారా 11వేల ఉద్యోగాలు కల్పిస్తున్నామని మంత్రి కొండా సురేఖ తెలిపారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఎన్నికల ముందు తాము చెప్పామని.. అందులో భాగంగానే ఈ జాబ్‌మేళా నిర్వహిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వరంగల్‌పై ప్రత్యేక దృష్టి సాధించారని చెప్పారు. గత కేసీఆర్ ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలపై పదేళ్లుగా నిర్లక్ష్యంగా వ్యవహారించిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 60వేల ఉద్యోగాలు కల్పించామని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఉద్యోగం రావాలంటే కష్టం.. అందుకే ఇలాంటి జాబ్‌మేళాను నిర్వహించామని తెలిపారు. ప్రతిభ ఆధారంగానే ఉద్యోగం దక్కుతుందని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

## భగ్గుమన్న బంగారం ధరలు



**న్యూఢిల్లీ:** బంగారం ధర మళ్లీ భగ్గుమంది. అంతర్జాతీయంగా ఆర్థిక ఉద్రిక్తతలతో పసిడి ధర చుక్కలనంటుతోంది. అమెరికా, చైనాల మధ్య సుంకాల పోరు రోజురోజుకూ తీవ్రమవుతున్న నేపథ్యంలో పసిడికి పెట్టుబడులు మళ్లుతున్నాయి. దీంతో దేశ రాజధాని దిల్లీలో 10 గ్రాముల మేలిమి పసిడి ధర రూ.6250 పెరిగి శుక్రవారం రూ.96,450కు చేరింది. సాయంత్రం 6 గంటల సమయానికి హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో రూ.96,430 స్థాయి వద్ద ట్రేడయ్యింది. అంతర్జాతీయంగా ఔన్సు (31.10 గ్రాము) బంగారం ధర 3,223 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఇంట్రాడేలో 3,237 డాలర్లకు చేరుకుంది. దీన్ని అనుసరించి దేశీయంగా 10 గ్రాముల మేలిమి (24 క్యారెట్లు ) బంగారం ధర రూ.96 వేల మార్కు దాటింది. 99.5 స్వచ్ఛత కలిగిన బంగారం కూడా రూ.96 వేలు పలుకుతోంది. వెండి కిలో రూ.95,500 పలుకుతోంది. వాణిజ్య యుద్ధ భయాలతో ఏప్రిల్ 2న బంగారం ఔన్సు అంతర్జాతీయంగా 3200 డాలర్లను తాకింది. తర్వాత లాభాల స్వీకరణతో కాస్త తగ్గుముఖం పట్టింది. అయితే, ఇతర దేశాలపై విధించిన టారిఫ్‌లను తాత్కాలికంగా నిలుపుదల చేసిన ట్రంప్.. చైనాపై మాత్రం కొనసాగించారు.ఈ పరిణామాలు వాణిజ్య, ఆర్థిక అనిశ్చితులకు కారణమయ్యాయి. దీంతో మాంద్యం భయాలు నెలకొన్నాయి. డాలర్ ఇండెక్స్ నూరు డాలర్లకు దిగువకు చేరడం పసిడికి మరింత డిమాండ్ పెంచింది. సెంట్రల్ బ్యాంకులు కూడా పెద్ద మొత్తంలో బంగారం నిల్వలను పెంచుకుంటుండడంతో పుత్తడి ధరకు రెక్కలు రావడానికి కారణమని విశ్లేషిస్తున్నారు.

ఉత్తేజిత దినపత్రిక


# ఘనంగా సాంఘిక విప్లవ జ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి

## జాతీయ బీసీల కార్యదర్శి డాక్టర్ బత్తుల సంజీవరాయుడు

**ఉత్తేజిత (శ్రీశైలం ప్రతినిధి)**



నంద్యాల జిల్లా మండల కేంద్రమైన పాములపాడు గ్రామంలో ఏప్రిల్ 11వ తేదీన భారత సాంఘిక విప్లవ పితామహుడు మహాత్మా జ్యోతిరావు పూలే ఆయన మహారాష్ట్ర పూణేలో 1827 ఏప్రిల్ 11న అట్టడుగు వర్గంలో జన్మించే నాటికి మనువాద ధర్మం నాలుగు పాదాల నడుస్తోంది, కుల వ్యవస్థలో అట్టడుగున ఉన్న అస్పృశ్యులలాగే సమాజంలో పురుషులకు సమానంగా ఏమాత్రం అవకాశాలు పంచుకునే పరిస్థితి స్త్రీలకు లేదు . ముఖ్యంగా బాలికలు పాఠశాలలకు వెళ్లి చదువుకోవడం తప్పుగా భావించేవారు అటువంటి పరిస్థితులను మార్చాలని పూలే నడుంబిగించారు . మహిళల కోసం ప్రత్యేక పాఠశాలలను ప్రారంభించడానికి నాటి మనువాద సమాజం జీర్ణించుకోలేకపోయింది. పూలే తండ్రికి ఊళ్లోని వారందరూ ఇంటికి వెళ్లి ఫిర్యాదు చేయడంతో సొంత తండ్రి అప్పటికే పెళ్లయిన పూలేను ఇంటి నుంచి వెళ్లగొట్టాడు . మహిళా విద్యను ముందు తన ఇంటి నుంచి ప్రారంభించారు . పూలే నిరక్షరాశులయిన తన భార్య సావిత్రిబాయికి తానే చదువు నేర్పి ఆమెను ఒక ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్దారు . మతం ద్వారా తాము ఎంత మోసానికి గురవుతున్నారో బడుగు వర్గాలకు తెలియ చెప్పడానికి తృతీయ రత్న వంటి నాటకాలు పెక్కు కవితలు రాశారు . ఆయన రాసిన గులాం గిరి వంటి గ్రంథాలు సమకాలీన సమాజపు పోకడలకు అద్దం పట్టాయి. ఎందరికో దిశా నిర్దేశం చేశాయి వితంతువులకు అనాథ మహిళలకు శిశువులకు శరణాలయాలు స్థాపించారు . పూలే దంపతులు బడుగు వర్గాల విజ్ఞాన వికాసాల కోసం సత్యశోధకు సమాజ్ వంటి సంస్థలు స్థాపించారు. కార్మిక ఉద్యమ పితామహుడైన లోకండే ఆయనకు ప్రధాన అనుచరుడు కార్మికులకే కాక , కర్షకుల ఉన్నతికి కూడా ఎన్నో రచనలు చేశారు . బ్రిటిష్ ప్రభుత్వ దృష్టిని వారి సమస్యల
వైపునకు మళ్ళించడంలో పూలే విజయం సాధించారు. పూలేను బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక ఆదర్శమూర్తిగా గురువుగా పేర్కొని గౌరవించేవారు .

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇన్కమ్ టాక్స్ అధికారి వేల్పుల ఆనంద్ కుమార్ , జనసేన నందికొట్కూరు నియోజకవర్గ ఇన్చార్జి నల్లమల రవికుమార్ ,ప్రజా సంఘాల నాయకులు డాక్టర్ డి నాగన్న, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షులు అంకన్న, అబ్రహం , జాతీయ బీసీల సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ బిజెపి మండల అధ్యక్షులు మురళి ,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దామోదర్ రెడ్డి ,మండల బీసీ నాయకులు గట్టు శివశంకర్ నాగరాజు, సాయి, జనసేన మండల నాయకులు బత్తుల కిరణ్ రాజు తదితరులు పాల్గొన్నారు

# శ్రీకాకుళ గిరిజన సాయుధ పోరాట నాయకుడు, సిపిఐ (యం-యల్) న్యూడెమోక్రసీ సీనియర్ నాయకులు కామ్రేడ్ పైలా వాసుదేవరావుకు విప్లవ జోహార్లు




**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు ఏప్రిల్ 11 శుక్రవారం**

శ్రీకాకుళ గిరిజన సాయుధ పోరాట నాయకుడు,సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ సీనియర్ నాయకులు కామ్రేడ్ పైలా వాసుదేవరావు వర్ధంతి సభనుసిపిఐ (యం-యల్) న్యూడెమోక్రసీ కేంద్రకమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈ రోజు ఎమ్మిగనూరు పట్టణంలో ఐ.ఎఫ్. టి.యు కార్యాలయం నందు కా? పైలా వాసుదేవరావు 15వ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా సిపిఐ (యం-యల్) న్యూడెమోక్రసీ ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యదర్శి కె.నాగరాజు మాట్లాడుతూ నాటి శ్రీకాకుళ గిరిజన సాయుధ రైతాంగ పోరాటంలో పనిచేసి, భూమి కోసం, భుక్తి కోసం, ఈ దేశ విముక్తి కోసం సాయుధ పోరాటమే ఏకైక మార్గమని నమ్మి తన తుదిశ్వాస విడిచేంత వరకు కా? పైలా వాసుదేవరావు గారు పనిచేశారని ఆయన సేవలను కొనియాడారు. బడా బూర్జువా, బడా భూస్వామ్య, నిరంకుశ పాలక వర్గాలను మెడలు వంచి ఈ దేశంలో ఎర్ర జెండాను ఎగురవేయాలనే పట్టుదలతో ప్రతిఘటనా పోరాటాలను నిర్మించేందుకు ఆయన అహర్నిశలు కృషిచేశారన్నారు.నక్సల్బరీ, శ్రీకాకుళ పోరాట వారసత్వంతో దోపిడీ, పీడనలు లేని సమసమాజ స్థాపనకై ప్రతి ఒక్కరు పోరాడాలని పీడితులను, తాడితులను, కార్మికులను, కర్షకులను, విద్యార్థులను, మేధావులను, ఆదివాసీ, గిరిజనులను ఆయన మేల్కొల్పారన్నారు. ప్రతిఘటనా పోరాటాల దారిలో సంఘటితంగా ముందుకు సాగేందుకు ఆయన ఎనలేని కృషి చేశారన్నారు. ఆయన నేటి తరం విప్లవకారులకు, కార్యకర్తలకు ఆదర్శనీయులు, మార్గదర్శకులు, కామ్రేడ్ పైలా వాసుదేవరావు 15వ వర్ధంతి సందర్భంగా పిలుపునిచ్చారు.ఆయన పోరాట స్ఫూర్తితో నేడు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి సత్యన్న,ఐ.ఎఫ్.టి.యు జిల్లా నాయకులు ఎస్.బాలరాజు,బాబు,పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ,పి.వై.ఎల్ జిల్లా నాయకులు మునెప్ప,ఉపేంద్ర,ఏఐకెఎంఎస్ నాయకులు వీరేశ్,పాండు, ఈరన్న,సురేష్,రాజన్న,పాల్గొన్నారు.

# వంట గ్యాస్ ధరలు పెంచి తొమ్మిది వేల కోట్ల రూపాయల ప్రజలపై భారాల,

## పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని వినూత్నంగా సిలిండర్లకు పాడికట్టి రాస్తారోకో,ధర్నా:సిపిఐ

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరు ఏప్రిల్ 11 శుక్రవారం పట్టణంలో స్థానిక స్థానిక సోమప్ప. సర్కిల్ లోవంటగ్యాస్ ధరలు పెంచి దేశవ్యాప్తంగా ప్రజలపై తొమ్మిది వేల కోట్ల రూపాయలు ప్రజలపై భారాలను మోపుడాన్ని నిరసిస్తూ ఎమ్మిగనూరు పట్టణంలో శుక్రవారం రోజున సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో వినూత్నంగా సిలిండర్లకు పాడిగట్టి ఎంపీడీవో కార్యాలయం నుండి సోమప్ప సర్కిల్ వరకు రాస్తారోకో అనంతరం ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)
పట్టణ కార్యదర్శి జి. రంగన్న, మంత్రాలయం సిపిఐ నాయకులు భాస్కర్ యాదవ్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి సమీవుల్లా తెలిపారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు వంట గ్యాస్ ధర తగ్గించడం ఎన్నికల ముగియగానే ధరల పెంచడం మోసపూరమని,
గ్యాస్ సిలిండర్ కు కు 50 రూపాయలు ధర పెంచి దేశంలోని 32 కోట్ల వినియోగదారులపై రూ 9,100 కోట్లు భారం మోపటం చాలా దుర్మార్గమని వారు ఆవేదన వ్యక్తం చేశారు.
పేదలు వినియోగించే ఉజ్వల పథకంతో సహా అన్నిటి పైన ఈ ధరలు పెంచడం జరిగిందనీ, రాష్ట్రంలోని కోటి యాభై లక్షల మంది వినియోగదారులపై దాదాపు 500 కోట్ల రూపాయల భారం పడుతుందని వారు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఆయిల్ ధరలు పడిపోయి బ్యారెల్ ధర 65 డాలర్లు పడిపోయిందని, అయినా కేంద్రం పెట్రోల్,డీజిల్ ధరలు తగ్గించకుండా లీటర్ కు రెండు రూపాయలు పెంచి 32 వేల కోట్ల రూపాయలను భారం దుర్మార్గం, ఒక వైపున విద్యుత్ సర్దుబాటుచార్జీలు,పాల ధరలు,నిత్యవసర ధరలు, మందుల ధరలు,ఇంటి పన్నుల,ఇప్పుడు డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలను పెంచి ప్రజలను పీల్చిప్పి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.




దీపం పథకం ద్వారా గ్యాస్ పై రాయితీలు ఇస్తామని కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ లో హామీ ఇచ్చిందని అందులోను కొందరికి మాత్రమే సబ్సిడీ అందిస్తున్నారు, సబ్సిడీ ఇవ్వాల్సిన వారిలోనూ అనేకమంది డబ్బులు జమ కాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. ప్రజల జీవన స్థితిగతులను దృష్టిలో ఉంచుకుని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన గ్యాస్ డీజిల్ ,పెట్రోల్ ధరలు తగ్గించాలని లేనిపక్షంలో ఈ పాపాలకు మోడీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ బాధ్యత వహించాలని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ఏపీ మహిళా సమైక్య పట్టణ కార్యదర్శి వీరమ్మ,చమండి,బేగం, సిపిఐ నాయకులు కెసి జబ్బర్,మాలిక్,తిమ్మ గురుడు,విజయేంద్ర,వీరేష్, కాజా,నరసింహులు, ఖాదర్, వెంకటేష్,శంకర్,నరసింహ గౌడ్,వీరేంద్ర,హనుమంతు, నాగరాజు,రాజు, అజారుద్దీన్,భాష,ఎల్లప్ప, శేఖర్, వీరితోపాటు 100 మంది పాల్గొన్నారు.

# స్వర్ణరథంపై శ్రీ భూ సమేత శ్రీ మలయప్పస్వామి కటాక్షం

**తిరుమల,ఉత్తేజిత ప్రతినిధి, ఏప్రిల్ 11.**



తిరుమల శ్రీవారి సాలకట్ల వసంతోత్సవాల్లో భాగంగా రెండవరోజైన శుక్రవారం ఉదయం శ్రీ మలయప్పస్వామి శ్రీదేవి, భూదేవి సమేతంగా తిరుమాడ వీధుల్లో స్వర్ణరథంపై విహరిస్తూ భక్తులను కటాక్షించారు.ఇందులో భాగంగా ఉదయం 8 నుండి 10 గంటల నడుమ అత్యంత వైభవంగా సాగిన స్వర్ణరథోత్సవంలో వేలాది మంది భక్తులు పాల్గొని గోవిందనామాలు జపిస్తూ రథాన్ని లాగారు. స్వర్ణరథోత్సవాన్ని దర్శించడంవల్ల- లక్ష్మీదేవి కరుణతో సంపదలు, భోగభాగ్యాలూ, భూదేవి కరుణతో, సమస్తధాన్యాలూ, శ్రీవారికరుణతో సర్వశుభాలూ, సుఖాలూ చేకూరుతాయని భక్తుల విశ్వాసం.ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు శ్రీ జ్యోతుల నెహ్రూ, డిప్యూటీ ఈవో శ్రీ లోకనాథం, వీజీవో శ్రీ సురేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన జిల్లా జాయింట్ కలెక్టర్



## మహాత్మా జ్యోతిబాపూలే స్త్రీల విద్య కోసం ఎనలేని కృషి చేసారు : జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్

## బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిన వ్యక్తి మహత్మ జ్యోతిబాపూలే : యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,ఏప్రిల్ 11**

మహాత్మా జ్యోతిబా పూలే స్త్రీల విద్య కోసం ఎనలేని కృషి చేశారని జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తెలిపారు. శుక్రవారం ఉదయం జ్యోతిబా పూలే 199 వ జయంతి సందర్భంగా బాలాజీ కాలనీలోని సర్కిల్ నందు ఏర్పాటు చేసిన జ్యోతిబా పూలే విగ్రహానికి జిల్లా జాయింట్ కలెక్టర్ పూల మాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో డిఆర్ఓ నరసింహులు తో కలిసి జాయింట్ కలెక్టర్, జ్యోతిబాపూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. 1827 ఏప్రిల్ 11 వ తేదీన మహారాష్ట్ర లోని సతారా జిల్లాలో జన్మించి ఎన్నో ఒడుదుడుకులు ఎదుర్కొన్నారని తెలిపారు. స్త్రీలకు విద్య అవసరాన్ని గుర్తించి ఆ దిశగా ఎనలేని సేవలు చేసిన మహా మనిషి జ్యోతిబాపూలే అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ రోజు ఘనంగా జ్యోతిబాపులే 199వ జయంతి కార్యక్రమంను అధికారికంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఆనాటి సామాజిక పరిస్థితులు నేపథ్యంలో సాంఘిక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన మహోన్నత వ్యక్తి అన్నారు. భారతదేశ చరిత్రలో సామాజిక సంస్కరణలకు జ్యోతిబాపూలే ఆధ్యుడని, నాంది కర్తని అని తెలిపారు. 1848 వ సంవత్సరంలో మహిళల విద్య కొరకు ఒక ప్రత్యేక పాఠశాలను ఏర్పాటు చేశారని తెలిపారు. "సత్య శోదక" సమాజం ను ఏర్పాటు చేసి సమాజంలో అణగారిన వర్గాలు కూడా ఇతర అభివృద్ధి చెందిన వర్గాలతో సమానంగా అభివృద్ధి చెందాలని అందరి సమానత్వం కోసం కృషి చేశారని అని తెలిపారు. అదేవిధంగా జిల్లాలో 600 మందికి బీసీ, కాపు, ఈడబ్ల్యూఎస్ వర్గాల లబ్ధిదారులకు 14.318 కోట్ల రుణాల చెక్కును లబ్ధిదారులకు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ మాట్లాడుతూ.. మహాత్మ జ్యోతిబాపూలే బడుగు, బలహీన వర్గాల వారికి ఎంతగానో కృషి చేసారని, వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు నడవాలని తెలిపారు. రాబోయే తరాల భవిష్యత్ కోసం ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనార్టీ వర్గాల వారికి రాష్ట్ర ముఖ్యమంత్రి అన్ని సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. స్త్రీలకు విద్యను అందించాలనే ఉద్దేశంతో మహిళలకు విద్య కొరకు ప్రత్యేక పాఠశాలను ఏర్పాటు చేసిన వ్యక్తి అని అన్నారు. స్వాతంత్రానికి పూర్వమే మహాత్మా అని పేరుతో పిలవబడ్డారని తెలిపారు. జిల్లాలో 600 మంది లబ్దిదారులకు వివిధ స్వయం ఉపాధి పథకాల క్రింద వెనకబడిన వర్గాల వారికి ప్రభుత్వం రూ.14.318 కోట్ల రూపాయల రుణాల చెక్కును లబ్ధిదారులకు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం బీసీ సంక్షేమ అభివృద్ధి కోసం అండగా ఉంటూ, అనేక పథకాలను ప్రవేశపెడుతుందని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. డిఆర్ఓ మాట్లాడుతూ..

మహాత్మ జ్యోతిబాపూలే చూపించిన మార్గంలో మనమందరం సమాజం కోసం పాటుపడాలి అని ప్రజలలో చైతన్యం తీసుకురావాలి అని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో మనం జరుపుకోవాలని ఆశిస్తూ ఈరోజు ప్రభుత్వం తరఫున బీసీలకు కొన్ని సంక్షేమ పథకాల సంబంధించినటు వంటి ఆస్తులు పంపిణీ మరియు చెక్కుల పంపిణీ జరగబోతోంది ఈ సందర్భంగా
అందరికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.కార్యక్రమం అనంతరం జాయింట్ కలెక్టర్ జిల్లాలో 600 మంది లబ్ధిదారులకు వివిధ స్వయం ఉపాధి పథకాల కింద రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 14.318 కోట్ల రుణాల చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి రాజేంద్ర కుమార్ రెడ్డి, బీసీ కార్పొరేషన్ ఈ ఓ బాబు రెడ్డి, డిప్యూటీ కమీషనర్ అమరయ్య, వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ సి ఆర్ రాజన్, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సదాశివం, రజక వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ లు మదన్మోహన్, చంద్రన్న, వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ చెన్నారెడ్డి, మాజీ మంత్రివర్యులు పరసారత్నం, సంబంధిత అధికారులు, బి.సి. సంక్షేమ వసతి గృహాల వార్డెన్లు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం విషప్రసాదంగా మారిన దారుణం టీడీపీ కూటమి ప్రభుత్వ వైఫల్యంపై విద్యార్థి సంఘాల మండిపాటు!

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిది**

ఏజెన్సీపై చర్యలు తీసుకోవాలి



ఎమ్మిగనూరు ఏప్రిల్ 11 శుక్రవారం నియోజకవర్గంలోని పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో నాసిరకం, ఆరోగ్యానికి హానికరమైన చిన్న రకమైన కోడి గుడ్లను సరఫరా చేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న దారుణం వెలుగు చూసింది. తినడానికి కూడా వీలులేని నాణ్యతలేని గుడ్లను వండించి వృద్ధి చెందుతున్న చిన్నారులకు పెడుతుండటం ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి దారి తీసింది.ఇది యాదృచ్ఛికంగా జరిగిన తప్పిదం కాదు. ఇది ప్రభుత్వ వ్యవస్థలో ఉన్న అవినీతి మాఫియా రాకాసి రూపాన్ని ప్రజలకు చూపించిన ఘటన. నాణ్యతపై పర్యవేక్షణ లేకుండా, విద్యార్థుల ఆరోగ్యాన్ని పణంగా పెట్టి కొందరు కాంట్రాక్టర్లకు అనుకూలంగా వ్యవహరించడం ప్రభుత్వ బాధ్యతారాహిత్యానికి నిదర్శనం. "ఇది భోజనం కాదు %-% పిల్లల మీద జరుగుతున్న ఆరోగ్య హత్య" అని విద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి. మధ్యాహ్న భోజన
పథకాన్ని లాభాల వేటకు వేదికగా మార్చిన అధికారులను, వారికి అండగా నిలుస్తున్న రాజకీయ నేతలను విద్యార్థి సంఘాలు గట్టిగా ప్రశ్నిస్తున్నాయి.విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, ఎమ్మిగనూరు కూటమిలో తెరవెనుక ఉన్న ఓ ప్రముఖ వ్యాపార, సామాజిక వేత్త హస్తం లేకుండా ఇలాంటి గుడ్ల సరఫరా జరగడం అసాధ్యమని వారు పేర్కొంటున్నారు. కాంట్రాక్టుల పన్నాగం, నాణ్యత నియంత్రణ లేకపోవడం, అధికారుల మౌన సమ్మతి %-% ఇవన్నీ ఒక వ్యూహబద్ధమైన దందాకి సంకేతాలు. పాలకులు బాధ్యత వహించకపోతే, విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడే హక్కు విద్యార్థి సంఘాలదే అవుతుంది. వెంటనే విచారణ జరిపి, నేరాన్ని చేసిన వారిని శిక్షించకపోతే, ఉగ్ర ఆందోళనలు అరికట్టలేనివి అవుతాయని విద్యార్థి నేతలు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిద్రలేవాలి. ఆరోగ్యంతో రాజీ పడే ప్రభుత్వానికి ప్రజాస్వామ్యంలో చోటు లేదని, న్యాయం జరగని పక్షంలో ప్రజలే తీర్పు చెబుతారన్నది స్పష్టమవుతోంది.

# అల్లూరు గ్రామంలోఅనారోగ్యంతో వ్యక్తి మృతి నివాళులర్పించిన ఎమ్మెల్యే గిత్త. మాండ్ర లింగారెడ్డి

**నందికొట్కూరు ఏప్రిల్ 12 ఉత్తేజిత ప్రతినిధి**



నందికొట్కూరు మండలం అల్లూరు గ్రామానికి చెందిన చందు అపెండెక్స్ నిన్న మరణించారు.
విషయం తెలుసుకున్న నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య టిడిపి సీనియర్ నాయకులు లింగారెడ్డి అల్లూరు గ్రామానికి చేరుకుని పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.చందు కుటుంబానికి అన్నివిధాలుగా ఆదుకొని అండగా ఉంటామన్నారు.అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిన్న నాగలక్ష్మయ్య రవీంద్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు

ఉత్తేజిత దినపత్రిక

# డా. బి.ఆర్.అంబేద్కర్ జయంతికి వేలాదిగా తరలి రండి!



గ్రామ గ్రామాన ప్రచారం నిర్వహించిన ఉత్సవ కమిటీ నేతలు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి.**

ఎమ్మిగనూరు ఏప్రిల్ 11 శుక్రవారం పట్టణంలో.. ఏప్రిల్ 14న ఎమ్మార్వో ఆఫీస్ లో జరగనున్న భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారి 134వ జయంతోత్సవ సభకు దళిత, బహుజనులు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ కోఆర్డినేటర్స్ డా. బి. ఆర్.అంబేద్కర్ భవన సాధన కమిటీ చైర్మన్ కదిరికోట ఆదెన్న, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు జి. ఆనంద్ చైతన్య మాదిగలు కోరారు. శుక్రవారం నందవరం మండల పరిధిలో ముగతి, హాలహర్వి గ్రామాలలో అంబేద్కర్ జయంతికి తరలిరావాలని ప్రచారం నిర్వహించి కరపత్రములను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని భారత రాజ్యాంగం ఆమోదించి 75 ఏళ్లు నిండిన సందర్భంగా రాజ్యాంగం వజ్రోత్సవ వేడుకలను వేలాదిమందితో తలపెట్టినట్లు పేర్కొన్నారు. ఏప్రిల్ 14న సోమవారం ఉదయం 10 గంటలకు పట్టణంలోని ఎం.బి. చర్చి దగ్గర నుండి సభాస్థలం వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీలు బేడ, బుడగజంగాలు, ఎరుకల సామాజిక వర్గాలకు చెందిన వారు తమ కుల వృత్తులను ప్రదర్శించడంతోపాటు యువకులు చేత కర్ర సాము విన్యాసాలు, 100 డప్పులతో దరువు, కర్నూలు నగరానికి చెందిన ప్రజానాట్యమండలి వారిచే ర్యాలీలో నృత్య ప్రదర్శన వంటి సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు తల సేమియా బాధిత పిల్లల ప్రాణాలు కాపాడేందుకు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సభకు ఎమ్మిగనూరు నియోజకవర్గం నలుమూలల నుండి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజలు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముగతి గ్రామ దళిత నాయకులు నరసన్న, దేవపాల్, దావీదు, చిన్న నరసన్న, అబ్రహాము, ఏసేపు హాలహర్వి గ్రామ నాయకులు బూదూరు ప్రకాశం, దుబ్బన్న, కంబలదిన్నె జయరాజు, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

# ఏపీఎస్ ఆర్టీసీ ఉద్యోగుల నిరసన కార్యక్రమం

**ఎమ్మిగనూరు డిపోలో ఎర్ర బ్యాడ్జీలతో గేట్ మీటింగ్, మహా ధర్నా**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరు ఏప్రిల్ 11 శుక్రవారం ఏపీ పీటీడీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు ఆర్టీసీ డిపోలో ఉద్యోగులు శుక్రవారం నాడు మహా ధర్నా నిర్వహించారు. డిపో ఆవరణలో ఎర్ర బ్యాడ్జీలు ధరించి గేట్ మీటింగ్ ద్వారా తమ న్యాయమైన డిమాండ్లపై ఘనంగా నిరసన వ్యక్తం చేశారు. ప్లే కార్డులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమం డిపో అధ్యక్షుడు ఎస్.ఎం. రఫీక్, కార్యదర్శి ముస్తాక్ అహ్మద్ ల సమన్వయంతో నిర్వహించారు. ధర్నాలో పాల్గొన్న కర్నూలు జిల్లా సహాయ కార్యదర్శి ఎన్.పి.ఎం. సాహెబ్ ప్రసంగిస్తూ, "రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పిటిడి ఉద్యోగుల సమస్యలపై ఇప్పటికే గత ఏడాది నవంబర్ 5న గౌరవ మేనేజింగ్ డైరెక్టర్‌కు మెమొరాండం అందజేశాం. సమస్యలు పరిష్కరించకపోవడంతో మళ్లీ మార్చి 25న మరోసారి మెమొరాండం ఇచ్చాం. అయినప్పటికీ స్పందన లేకపోవడం దురదృష్టకరం," అని విమర్శించారు. రాబోవు కాలంలో రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు అందరూ సమస్యల పరిష్కారం కోసం పోరాటానికి సిద్ధం కావాలని కోరారు.

డిమాండ్లు ఈ విధంగా ఉన్నాయి:

- ఉద్యోగ భద్రతకు సంబంధించిన సర్క్యులర్ 1/2019 ను వెంటనే అమలు చేయాలి
- అక్రమ సస్పెన్షన్లు, రిమూవల్స్‌ను నిలిపివేయాలి









- నాలుగు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్లు వెంటనే ఇవ్వాలి
- గ్యారేజీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి
- మహిళా ఉద్యోగులకు పిల్లల సంరక్షణ సెలవులను జీవో ప్రకారం మంజూరు చేయాలి.లినాన్ ఆపరేషన్ ఉద్యోగుల పెండింగ్ సమస్యలను వెంటనే... పరిష్కరించాలి ,ఉద్యోగులకు అనారోగ్య సెలవులకు పూర్తి జీతం చెల్లించాలిఅని,%జు.ఎ.వా% స్థానంలో పాత వైద్య విధానాన్ని... పునరుద్ధరించాలిఅని, ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వం ద్వారా లేదా సంస్థ ద్వారామాత్రమే కొనాలిఅని, 114 జీవో లో పొందిన పరిచిన మేరకు నైట్ అవుట్ అలవెన్సును 150 నుంచి 400 వరకు.... చెల్లింపులు చేయాలిఅని, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సంస్థపరంగా వేతనాలు.... చెల్లించాలి, ఏపీఎస్ఆర్టీసీ లో ఉన్న విధంగానే క్యాడర్ స్ట్రెంత్... అమలు చేయాలిఅని, తీవ్రమైన అనారోగ్య కారణాలతో బాధపడుతున్న ఉద్యోగులకు.... ఓడీలను కేటాయించాలనీ, డిప్టేషన్లను యధావిధిగా... కొనసాగించాలిఅని, ఉద్యోగుల అవసరాన్ని బట్టి ఈఓఎల్ లు.... మంజూరు చేయాలిఅని, పారదర్శకమైన ట్రాన్స్ఫర్ పాలసీని... అమలు చేయాలిఅని, ఆఫీసు సిబ్బంది దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలిఅని,రిటైర్ ఉద్యోగుల దంపతులకు సూపర్ లగ్జరీ బస్సులో ప్రయాణాలను... అనుమతించాలిఅని, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలిఅని, ఆన్ కాల్ డ్రైవర్ల డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలిఅని

డిపో కార్యదర్శి ముస్తాక్ అహ్మద్ మాట్లాడుతూ, డిపో స్థాయిలో లేదా జిల్లా స్థాయిలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు యత్నిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్‌కు చెందిన ఎం . ఎల్. రెడ్డి, ఎం.ఎం.డి.షరీఫ్, పి.కె.వలి, యస్.వి.భాషా, కె.ఎం.భాషా, సురేష్ బాబు, భాస్కర్ ,ఓంకార్, అవుట్ సోర్సింగ్
ఉద్యోగులు అన్ కాల్ డ్రైవర్లు,
రిటైర్డ్ అయిన ఉద్యోగులు నారాయణ, సి.ఎం.డి.దావూద్ పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్టలో శ్రీ సీతారామ లక్ష్మణులకు స్వర్ణ కిరీటాలు

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, ఏప్రిల్ 11.**



ఒంటిమిట్టలోని శ్రీ కోదండ రామాలయానికి సుమారు రూ.6.60 కోట్ల విలువైన మూడు వజ్రాలు పొదిగిన స్వర్ణ కిరీటాలను, పెన్నా సిమెంట్స్ అధినేత శ్రీ ప్రతాప్ రెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులతో కూడి శుక్రవారం నాడు విరాళంగా అందించారు.దాదాపు 7 కేజీల బంగారంతో తయారు చేసిన ఈ స్వర్ణ కిరీటాలను ఆలయంలో టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు, ఈవో శ్యామలరావులకు దాత అందించారు.అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, ఈ కిరీటాలను శ్రీ సీతారామ లక్ష్మణుల మూలమూర్తులకు అలంకరించారు.

## డీఎస్సీ నోటిఫికేషన్ తేదీలు తక్షణమే ప్రకటించాలని విద్యా భవన్ ముందు YSRSU ధర్నా.

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు**





రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ నోటిఫికేషన్ తేదీలని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విద్యార్థి విభాగం నాయకులు ఆత్మూర్ లోని పాఠశాల విద్యా భవన్ కార్యాలయం ముందు శుక్రవారం నాడు ధర్నా నిర్వహించారు. అనంతరం కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ. రవిచంద్ర మాట్లాడుతూ- డీఎస్సీ నోటిఫికేషన్ తేదీల్ని ప్రకటించని కారణంగా అభ్యర్థులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ నియామకాలు చేపడతామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. మెగా డీఎస్సీ అంటూ సీయం చంద్రబాబు మొట్ట మొదటి సంతకం చేసి ఇప్పటికీ పది నెలలవుతున్నదన్నా తేదీల్ని ప్రకటించకుండా నిరుద్యోగుల్ని మోసగించారని మండిపడ్డారు. ఇది మెగా డీఎస్సీ కాదు దగా డీఎస్సీ అని విమర్శించారు. టెట్ పరీక్ష నిర్వహించి సుమారు ఆరు నెలలవుతున్నా కూడా డీఎస్సీ ఎందుకు నిర్వహించలేదని ప్రశ్నించారు . లక్షా 87 వేల మంది అభ్యర్థులు అర్హత పొంది డీఎస్సీ పరీక్ష కోసం వేల రూపాయలు ఖర్చు చేసి కోచింగ్ తీసుకున్నారన్నారు. వీరి జీవితాలతో కూటమి ప్రభుత్వం చెలగాటమాడుతున్నదని దుయ్య బట్టారు. మార్చి లో తేదీల్ని ప్రకటిస్తామని హామీ ఇచ్చి నారా లోకేష్ నిరుద్యోగుల్ని దగా చేసాడని విమర్శించారు. ఇప్పుడు ఏప్రిల్ లో నోటిఫికేషన్ ఇస్తామని మరో నాటకమాడుతున్నాడని తెలిపారు. విద్యా శాఖని గాలికొదిలేసి షాడో సీయం గా లోకేష్ చెలామణి అవుతున్నాడని ఎద్దేవా చేసారు. మరోవైపు వ్యాయమ ఉపాధ్యాయ పీఈటీ లకి ఈవెంట్స్ లో వెయిటేజీ మార్కులు కల్పించని కారణంగా తీవ్రంగా నష్ట పోనున్నారని తెలిపారు. ఫిజికల్ ఏఫిషన్సీ టెస్ట్ నిర్వహించాలని డిమాండ్ చేసారు. పీఈటీ, స్పోర్ట్స్ కోటా లో పోటీ తక్కువ ఉంటుందన్న కారణంతో బీటెక్, గ్రూప్ అభ్యర్థులు కూడా పోటీ పడే అవకాశం వున్నదని తెలిపారు. గత జగన్ ప్రభుత్వం 6,100 డీఎస్సీ పోస్టులు వేస్తే వాటిని రద్దు చేసి చంద్రబాబు సర్కారు మెగా డీఎస్సీ అంటూ దగా చేసారని పేర్కొన్నారు. తక్షణమే డీఎస్సీ పరీక్షల తేదీల్ని ప్రకటించి నిరుద్యోగులకి న్యాయం చేయాలని రవిచంద్ర డిమాండ్ చేసారు. ఈ ధర్నా లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం నాయకులు కె. శివారెడ్డి, రవీంద్ర, గోపీచంద్, సురేంద్ర, పూజిత్, మదన్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మాపూలే కు భారతరత్న ఇవ్వాలి

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిది**



. ఏప్రిల్ 11 శుక్రవారం నగరం లోని స్థానిక అక్షర శ్రీ స్కూల్ నందు మహాత్మా జ్యోతిబా పూలె 198 వ జయంతి ని బిసి ఎస్సి ఎస్టీ మైనారిటీ విద్యార్థి యువజన సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు ఎమ్ శేఖర్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథి గా విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు భరత్ కుమార్ ఆచారి హాజరై ముందుగా పూలె చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి అనంతరం కేక్ కట్ చేసారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మ పూలె
ఆధునిక భరతదేశపు తొలి సామజిక ఉద్యమ కారుడు అని 85% ఉన్న దళిత బహుజన ల విద్య నిరంతరం కృషి చేసిన వ్యక్తి అని కొనియాడారు, తన భార్య అయిన సావిత్రి బాయి పూలె నీ భరతదేశ తొలి మహిళా ఉపాధ్యాయిని గా తీర్చిదిద్ది న సంఘసంస్కర్త అని కొనియాడారు, మహాత్మా జ్యోతిరావు పులె కు భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేసారు, బిసి ల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పీఎం విశ్వకర్మ స్కీమ్ ను పక్కడబంధీగ అమలు చేయాలి అని డిమాండ్ చేసారు, ఈ కార్యక్రమం లో అక్షర శ్రీ పాఠశాల చైర్మన్ లోకేష్ , చిన్న రంగస్వామి, రాజు, మద్దిలేటీ తదితరులు,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు..

# మహాత్మా జ్యోతిరావుపూలే

**198 వ జయంతి సందర్భంగా ఏపీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఏమ్మిగనూరు ఏప్రిల్ 11 శుక్రవారం టౌను పరిధిలో ఉన్న గ్రంథాలయం దగ్గర సమావేశం నిర్వహించి మహాత్మ జ్యోతిరావు పూలే గారి పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మీడియా ముందు ఎమ్మార్పీఎస్ నాయకులు పరిగల ప్రకాష్ రాజ్ జయరాజు నాగేష్ మాట్లాడుతూ ఆయన జననం??
(11-04-1827 పూణెపట్టణం,మహారాష్ట్ర) ఆయన మరణం??(1890 నవంబరు 28,(జీవిత కాలం 63 యేండ్లు)ఆయన ప్రధాన అభిరుచులు నీతి శాస్త్రం,మానవతావాదం, బడుగు బలహీన వర్గాలకువిద్య నేర్పడం ,సంఘ సంస్కరణ, కుల నిర్మూలన,థామస్ స్పెయిన్,రచించిన (Human rights)మానవ హక్కులు అనే పుస్తకం చదవడం వలన ప్రభావితం అయ్యారుఅతను అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసాడు. 1873 సెప్టెంబరు 24న పూలే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ (society of spekars of truth) (సొసైటీ ఆఫ్ స్పీకర్స్ ఆఫ్ ట్రూత్)అనే సంస్థ ను ను ఏర్పాటు చేశాడు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన ఈ సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలు కూడా చేరవచ్చు. సామాజిక సంస్కరణ ఉద్యమంలో మహాత్మా పులే,
భారత దేశంలోనే మొట్టమొదటి వ్యక్తిగా పరిగణించబడ్డాడు. ఆయన భార్య సావిత్రిబాయి పులే భారతదేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలు,ఈ దంపతులు భారత దేశంలో బలహీన వర్గాల విద్యకు,మహిళ విద్యకు మార్గదర్శకులు. మహిళలకు, తక్కువ కుల ప్రజలకు విద్యను అందించే సంకల్పంతో ప్రసిద్ది చెందాడు. పులే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848 లో పూనాలో ప్రారంభించారు. ఆయన వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించాడు. భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన మొట్టమొదటి స్థానిక భారతీయులలో ఈ మహానియా జంట ఉన్నారు. విద్య యొక్క విశ్వీకరణను



సమర్థించిన మొదటి సంస్కర్త కూడా ఆయన.
భారత ప్రథమ
సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘసేవకుడెట్కన జ్యోతీబా ఫూలే మహారాష్ట్ర లోని సతారా జిల్లాలోని వ్యవసాయ తోట మాలి కులానికి చెందిన కుటుంబంలో 1827 ఏప్రిల్ 11న జన్మించాడు. ఆయన తండ్రి గోవిందరావు మొదట్లో కూరగాయలు అమ్మేవాడు. కాలక్రమేణా పీష్వా పరిపాలనాకాలంలో పూల వ్యాపారం చేయడంవల్ల వారి ఇంటి పేరు ఫూలే గా మార్పు చెందింది. జోతిరావ్‌కి సంవత్సరం వయస్సు రాకుండానే తల్లి తనువు చాలించింది. 7 సంవత్సరాల వయస్సులో ఫూలే ఒక మరాఠీ పాఠశాలలో ప్రాథమిక విద్యనభ్యసించాడు. తరువాత చదువు మానివేసి వ్యవసాయంలో తండ్రికి సాయంగా ఉండేవాడు. అతి తక్కువ కాలం పాఠశాలకు వెళ్ళినప్పటికీ ఫూలేకి పుస్తక పఠనం పట్ల ఆసక్తి ఎక్కువ. ప్రతిరోజూ నిద్రకుపక్రమించే ముందు లాంతరు వెలుతురులో చదువుకునే వాడు. జ్యోతిరావు ఫూలే చదువుపట్ల ఆసక్తిని గమనించిన ఒక ముస్లిం టీచర్, ఇంటి ప్రక్కనే ఉండే ఒక క్రైస్తవ పెద్దమనిషి జోతిరావ్ తండ్రిని ఒప్పించి ఆయన విద్యాభ్యాసం కొనసాగేలా చేశారు. ఆయన1841లో స్కాటిష్ మిషన్ పూణేలో నడుపుతున్న పాఠశాలలో చేర్పించాడు సదాశివ భిల్లాల్ గోవింద్ అనే బ్రాహ్మణునితో ఫూలే పరిచయం జీవితకాల స్నేహంగా మారింది. చిన్నప్పుడే మానవ హక్కుల ప్రాథమిక సూత్రాలపెట్క జ్ఞానాన్ని సంపాదించాడు ఫూలే. జోతిరావ్‌కు చిన్నప్పటి నుంచే శివాజీ అంటే అభిమానం ఎక్కువ. శివాజి, జార్జ్ వాషింగ్టన్‌ల జీవితచరిత్రలు ప్రభావితం చేయడంవల్ల దేశభక్తి, నాయకత్వ గుణాలు అలవాటయ్యాయి. థామస్ రచించిన 'మానవ హక్కులు' పుస్తకం అతని ఆలోచనలను ప్రభావితం చేసింది.
అమెరికా స్వాతంత్ర్యపోరాటం అతనిని ప్రభావితం చేయడమే కాకుండా మానవత్వపు విలువలెట్కన స్వేచ్ఛ, సమానత్వం గురించి లోతుగా ఆలోచింపచేసింది. గులాంగిరి, పూణే సత్య సోధక సమాజ నివేదిక, తృతీయ రత్న, ఛత్రపతి శివాజీ, రాజ్‌భోంస్లే యాంచ, విద్యాకథాతిల్, బ్రాహ్మణ్ పంతోజి మొదలెట్కనవి మహాత్మ ఫూలే ముఖ్య రచనలు. 13 ఏళ్ళ ప్రాయంలో జోతిరావ్‌కి 9 సంవత్సరాల సావిత్రితో వివాహం జరిగిందివిద్యాభ్యాసం పూర్తయినతర్వాత ఆయన తన కుటుంబవ్యాపారమైన పూలవ్యాపారం ప్రారంభించాడు.1848లో జరిగిన తన బ్రాహ్మణ స్నేహితుడి వివాహంలో ఫూలే, బిసి 'మాలి' కులానికి చెందిన వాడవడం వల్ల కులవివక్షకు గురయ్యాడు. ఆ క్షణం నుండి కుల వివక్షపెట్క పోరాడాలని నిశ్చయించుకున్నాడు,కుల విధానంలో ఆయన బ్రాహ్మణులనువిమర్శించడమే కాకుండా సమాజంలో వారి ఆధిపత్యాన్ని వ్యతిరేకించాడు. జ్ఞాన సంపదకు అందరికీ అవకాశం ఇవ్వక పోవడానికి ఆయన అభ్యంతరం తెలిపాడు అంటూ మాట్లాడారు
ఇట్లు
ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు
ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి పరిగల ప్రకాష్ రాజ్ మాదిగ
ఏపీ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షులు మినిగ నాగేష్ మాదిగ
ఎమ్మిగనూరు నియోజకవర్గం ఇన్చార్జి మద్రి జయరాజు మాదిగ
ఏమ్మీగనూరు టౌన్ అధ్యక్షులు కదిరి కోట రంగన్న మాదిగ
ఏపీ ఎమ్మార్పీఎస్ తాలూక కార్యదర్శి మద్రి విజయ్ మాదిగ
ఏపీ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఇర్మియ మాదిగ
మండల కార్యదర్శి ఆరెకంటి రాజు మాదిగ
గోనెగండ్ల మండల అధ్యక్షులు మునెప్ప మాదిగ
ఎమ్మార్పీఎస్ నాయకులు ఎం. చిన్న బతకన్న మాదిగ
తదితరులు పాల్గొన్నారు

# మహాత్మా జ్యోతిరావు పూలే గారి 198వ జయంతిని ఘనంగా నిర్వహించిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరుబిఏప్రిల్ 11 శుక్రవారం
వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో,ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారి మరియు సీనియర్ నాయకులు శ్రీ బుట్టా శివనీలకంఠ గారి ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు శిల్పా ఎస్టేట్ లోని పార్టీ కార్యాలయంలో మహానేత, సమాజ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు గోవిందరావు పూలే గారి 198వ జయంతి ఘనంగా నిర్వహించబడింది. పూలే గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను గుర్తుచేసుకుంటూ మౌన ప్రార్థనతో ప్రారంభించారు. అనంతరం నాయకులు ప్రసంగిస్తూ మహనీయుడి జీవితాన్ని యువతకు స్ఫూర్తిగా నిలిపారు.బిలి

జ్యోతిరావు పూలే గారు భారత దేశ చరిత్రలో సామాజిక సమానత్వం కోసం నిరంతరం పోరాడిన ఉద్యమ నాయకుడు. బలహీన వర్గాల గొంతుకగా నిలిచిన పూలే గారు "సత్యశోధక్ సమాజం" అనే ఉద్యమ సంస్థను స్థాపించి సమానత్వం కోసం ఉద్యమించారు. కుల, మత, జాతి అనే భేదాలను తుంచేస్తూ సమాజాన్ని మేల్కొల్పే యోధుడిగా పూలే గారి జీవితం మానవతావాదానికి నిదర్శనంగా నిలుస్తుంది.

అంతేకాకుండా, ఆయన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి భారతదేశంలో మొట్టమొదటి బాలికల పాఠశాలను స్థాపించి మహిళా విద్యకు మార్గం వేశారు. ఇది అప్పటికి ఒక విప్లవాత్మక సంఘటనగా నిలిచింది. ఆయన పేదల పిల్లలకు విద్య అందించేందుకు అనేక ఆశ్రమ పాఠశాలలు ఏర్పాటు చేశారు. బంధించిన పిల్లలు,









అనాథలు, దళితులు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి అనంతమైనది.

ఈ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ %-% "పూలే గారి త్యాగాలను, సేవలను కేవలం ఒక జయంతి రోజునే గుర్తుచేసుకోవడం సరిపోదు. ప్రతి రోజూ ఆయన చూపిన మార్గాన్ని అనుసరించి, సమాజానికి సేవ చేయాలనే ఆత్మబలాన్ని మనం పెంపొందించుకోవాలి," అని పేర్కొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, యువజన విభాగం సభ్యులు పూలే గారి సేవలను స్మరించుకుంటూ భావోద్వేగంగా ప్రసంగించారు. పూలే గారి ఆలోచనలు ఇప్పటికీ సమాజానికి అవసరమైన మార్గదర్శక శక్తిగా ఉన్నాయని వారు అభిప్రాయపడ్డారు.

జ్యోతిరావు పూలే గారు చూపిన మార్గంలో నడవడం ద్వారా మాత్రమే సుసమాజ నిర్మాణం సాధ్యమవుతుందని, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేస్తోంది. పూలే గారి ఆలోచనలతో ప్రేరణ పొంది యువత, పార్టీ కార్యకర్తలు మరింత చైతన్యంతో ముందుకు సాగాలనే సంకల్పంతో ఈ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు.

ఈకార్యక్రమంలో రాష్ట్ర రైతు విభాగం అధికారప్రతినిధి కె.గడ్డం లక్ష్మీనారాయణ రెడ్డి,రాష్ట్ర బిసి సెల్ సంయుక్త కార్యదర్శి వీరుపాక్షి రెడ్డి,రాష్ట్ర చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి మాచాని వెంకటేష్,జిల్లా చేనేత అధ్యక్షులు ఎంకే శివప్రసాద్,జిల్లా అధికార ప్రతినిధి కదిరికోట సునీల్ కుమార్, నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు కాసిం బేగ్,పట్టణ ఉపాధ్యక్షులు ఉప్పరకోటకొండ నరసింహులు,పట్టణ ప్రధాన కార్యదర్శులు మాల కోరిశెట్టి విశ్వనాథ్,గడ్డం అంజి,కరే రాము,పట్టణ సహాయ కార్యదర్శి అల్తాఫ్,సోమేష్,చంద్రశేఖర్,కౌన్సిలర్ సుధాకర్,శ్రీనివాస్ రెడ్డి, మామయ్య, సయ్యద్ చాంద్, నరసింహులు, ప్రభాకర్, వడ్డే వీరేష్, ఆర్ఎస్ భాష, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తేజిత దినపత్రిక


# మా కార్లపై సుంకాలు తొలగించండి

## భారత్‌ను కోరిన ఐరోపా సమాఖ్య



తమ కూటమి దేశాల్లో ఉత్పత్తి అయిన కార్లపై సుంకాలను తొలగించాలని ఐరోపా సమాఖ్య భారత్‌ను కోరినట్లు సమాచారం. ఈయూతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకొనేందుకు వీలుగా ఈ విన్నపానికి మోదీ సర్కారు సానుకూలంగా స్పందించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే కొన్ని కార్లపై 100శాతానికి పైగా టారిఫ్‌లు ఉన్నాయి.. వీటిని 10శాతానికి తీసుకొచ్చే అవకాశం ఉంది. కానీ, దేశీయ పరిశ్రమలు మాత్రం కనీసం 30శాతం పన్నులను కొనసాగించేలా లాబియింగ్ చేస్తున్నట్లు సమాచారం. అదే సమయంలో దేశీయంగా విద్యుత్తు కార్ల సంస్థల ప్రయోజనాలను ప్రభుత్వం మరో నాలుగేళ్లపాటు రక్షించాలని కోరుతున్నారు. ఇక ప్రభుత్వం ఈయూ కోరినట్లు నిర్ణయం తీసుకొంటే.. ఫోక్స్‌వాగన్, బెంజ్, బీఎండబ్ల్యూ వంటి సంస్థలకు భారత మార్కెట్లోకి మరింతగా చొచ్చుకుపోయే అవకాశం లభించినట్లే. ఈ డిమాండ్‌పై స్పందించడానికి ఐరోపా కమిషన్ నిరాకరించింది. కానీ, చర్చల వివరాలు మాత్రం వెల్లడించింది. చాలా విభాగాల్లో భారత్-ఐరోపా సమాఖ్య భిన్నవైఖరులు అవలంభిస్తున్నాయని పేర్కొంది.

ట్రంప్ సర్కారు వారం క్రితం ద్వైపాక్షిక చర్చల సందర్భంగా భారత్ వద్ద ఇటువంటి డిమాండ్‌నే ఉంచింది. ముఖ్యంగా ఈవీలపై కూడా దిగుమతి సుంకాలను తొలగించాలని పట్టుబట్టింది. భారత్ దీనికి సానుకూలంగా స్పందిస్తే.. టెస్లాకు భారీగా లబ్ధి చేకూరే అవకాశం ఉంది. దేశీయ కంపెనీలను రక్షించడానికి భారత్ అత్యంత కఠిన నియమాలను అమలు చేస్తోంది. దిగుమతులను ఏమాత్రం ప్రోత్సహించే అవకాశం లేదు. టాటా, మహీంద్రా వంటి కంపెనీలు ఈవీల దిగుమతులపై టారిఫ్‌లకు మద్దతు ఇస్తున్నాయి.



## నైట్ అవుట్ అలవెన్స్ రూ.400 ఇవ్వాలి..

- రెండవ రోజు కొనసాగిన ఆర్టీసీ కార్మికుల నిరసన
- ఆర్టీసీ కార్మికులకు ప్రమోషన్లు ఇవ్వాలి..
- ఎన్ఎంయు డిపో కార్యదర్శి వై.డి.ఆర్ స్వామి
- ఎన్ఎంయు నంద్యాల జిల్లా వైస్ ప్రెసిడెంట్ పబ్బతి సుధాకర్

**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి ఏప్రిల్ 11 -:**

రాష్ట్రవ్యాప్తంగా వివిధ డిపోల్లో పనిచేస్తున్న ఆర్టీసీ కార్మికులకు వెంటనే ప్రమోషన్ ఇవ్వాలని నేషనల్ మజ్దూర్ యూనియన్ నంద్యాల జిల్లా వైస్ ప్రెసిడెంట్ పబ్బతి సుధాకర్ , డిపో కార్యదర్శి వై డియర్ స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్థానిక నందికొట్కూరు ఆర్టీసీ డిపో లో 50 మంది ఆర్టీసీ కార్మికులు 38 డిమాండ్లతో వైస్ ప్రెసిడెంట్ పబ్బతి సుధాకర్ , వై డియర్ స్వామి ఆధ్వర్యంలో రెండో రోజు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1/2019 యధావిధిగా అమలు చేయాలని, నైట్ అవుట్ అలవెన్స్ రూ.150 నుంచి కిలోమీటర్లు బట్టి 300 నుండి 400 వరకు పాత పద్ధతిలో ఇవ్వాలన్నారు. గ్యారేజీ కార్మికులకు పనిష్మెంట్లు తగ్గించాలన్నారు. డిపోలో సస్పెన్షన్ లు ఎత్తివేయాలి అన్నారు . కార్మికులకు వెంటనే ప్రమోషన్ ఇవ్వాలన్నారు సివిల్ అసిస్టెంట్ సర్జన్ గవర్నమెంట్ వారు ఇచ్చిన సిక్కులకు జీతాలు ఇవ్వాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ప్రభుదాస్, రత్నం జనార్ధన్ , కుమార్ , విజయుడు, గ్యారేజీ సెక్రెటరీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పూలే దంపతుల జీవితం అందరికీ ఆదర్శప్రాయం'

**నందికొట్కూరు ఏప్రిల్ 11 ఉత్తేజిత ప్రతినిధి**





స్వాతంత్రం రాకముందే సామాజిక సమస్యలపై తిరుగుబాటు చేసిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని వారినీ స్ఫూర్తిగా తీసుకొని వారి ఆశయాల సాధనకు వారి అడుగుజాడల్లో నడవాలని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య పిలుపునిచ్చారు శుక్రవారం నందికొట్కూరు పట్టణంలోని జ్యోతిరావు పూలే 199 జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ. వర్ణ వివక్షను రూపుమాపడం కోసం, దళిత బహుజన మహిళ వర్గాల అభ్యున్నతి కోసం పూలే ఆచరించిన కార్యాచరణ మహోన్నతమైనది. కుల, లింగ వివక్షకు తావు లేకుండా సమానత్వం, విద్య, హక్కుల పరిరక్షణ ద్వారానే సామాజిక ఆర్థిక సమున్నతికి బాటలు పడతాయన్న వారి ఆలోచనే 10 నెలల పాలనకు స్ఫూర్తి. కోట్లతో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలు ప్రారంభించి విజయవంతంగా అమలు చేయడానికి కృషి చేస్తున్నారని అన్నారు. బడుగు బలహీన వర్గాల బిడ్డలకు అత్యున్నత విదేశీ విద్యను అందించారు. వివిధ సంక్షేమ పథకం ద్వారా అభివృద్ధికి బాటలు వేసామని అన్నారు. బాల్యవివాహాలు కట్టడి చేసి, సామాజిక మార్పుకు నాంది పలికారు. పూలే జయంతి సందర్భంగా ఆ మహనీయుడి సేవలు స్మరించుకుంటూ వారి ఆశయ సాధనకు అందరం పునరంకితం అవుదాం' అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రసాదరెడ్డి,మున్సిపల్ వైస్-చైర్మన్ మొల్ల రబ్బానీ ఖాతా రమేష్ రెడ్డి,పట్టణ బీసీ నాయకులు,కౌన్సిలర్స్,వార్డ్ ఇంచార్జ్,మున్సిపల్ అధికారులు, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు

## ఎక్సైజ్ పోలీసులు గ్రామాలలో కొనసాగుతున్న దాడులు

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు ఏప్రిల్ 11 :**



కర్నూల్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీదేవి అసిస్టెంట్ కమిషనర్ ఆర్ హనుమంతరావు , నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఎస్.రవికుమార్ ఆదేశాల మేరకు జరిపిన దాడులలో జూపాడుబంగ్లా మండలం, తర్తురు గ్రామంలో గువ్వల నాగశేషులు(54) అనే వ్యక్తి వద్ద (05) లీటర్లు నాటుసారా సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగినది.

అలాగే పగిడ్యాల మండలం, నెహ్రూ నగర్ గ్రామంలో రవీంద్ర గౌడ్ అనే వ్యక్తి వద్ద (10) మద్యం సీసాలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగినది. ఈ దాడులలో నందికొట్కూరు ఎక్సైజ్ ఎస్.ఐలు జఫ్రుల్లా, భాష్యం శ్రీనివాసులు, కర్నూలు ఎన్ఫోర్స్మెంట్ ఎస్.ఐ మధుసూదన్ రెడ్డి, సిబ్బంది కృపవర కుమారి, శంకర్ నాయక్, శివన్న, మధుసూదన్ ప్రసాద్, సంధ్యా రాణి, శ్వేత రాణి పాల్గొన్నారు.

# ట్రంప్ నిర్ణయాలతో అమెరికా సెల్ఫ్‌గోల్

## ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్



ట్రంప్ నిర్ణయాలతో అమెరికా సెల్ఫ్‌గోల్ చేసుకొందని ప్రముఖ ఆర్థికవేత్త, ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం అమెరికా-చైనా మధ్య తీవ్రస్థాయిలో జరుగుతున్న వాణిజ్యయుద్ధం భారత్‌కు మంచి అవకాశాలు సృష్టిస్తుందని పేర్కొన్నారు. అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలు తలపడినప్పుడు వాణిజ్యంలో కొంత అస్థిరత ఉంటుందని చెప్పారు. ఈ సమయంలో భారత్ సరైన నిర్ణయాలు తీసుకొంటే లబ్ధి పొందుతుందన్నారు. ఆయన ఓ ఆంగ్ల పత్రికతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సమయంలో భారత్ చురుగ్గా వ్యవహరించి పెట్టుబడులు పెరిగేలా.. ఎగుమతులకు ప్రోత్సాహం లభించేలా అమెరికాతో వాణిజ్య చర్చలు జరపాలన్నారు.

ట్రంప్ నిర్ణయాలు స్వల్పకాలానికి అమెరికాకు సెల్ఫ్‌గోల్‌లా పనిచేస్తాయని రాజన్ హెచ్చరించారు. ఆ దేశంలో నిరుద్యోగిత, ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టి.. ఫెడ్ వడ్డీరేట్లు తగ్గించేందుకు సౌకర్యవంతంగా ఉన్న సమయంలో.. సొంత ఆర్థికవ్యవస్థనే ఆయన పట్టాలు తప్పిస్తున్నారన్నారు. అమెరికాకు ఎగుమతులు చేయడంపై ఆధారపడిన వియత్నాం వంటి దేశాలు ఈ నిర్ణయాలతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నాయని చెప్పారు. వీటితో పోలిస్తే భారత్‌పై టారిఫ్‌ల ప్రభావం పరిమితిగా ఉంటుందని చెప్పారు. మన జీడీపీతో పోలిస్తే ఎగుమతులు తక్కువగా ఉండటమే ఇందుకు కారణమని రాజన్ అభిప్రాయపడ్డారు. మన వృద్ధిరేటు పైనా పెద్దగా ప్రతికూల ప్రభావం ఉండదన్నారు. భారత్ ఇప్పుడు ఒక్క అమెరికాపైనే కాకుండా .. టారిఫ్‌ల విధానాన్నే పూర్తిగా సరళీకరించాల్సిన సమయం ఆసన్నమైందని చెప్పారు.

**భారత్ చురుగ్గా వ్యవహరించాలి..**

భారత్ ఇప్పుడు ఆర్థిక రక్షణాత్మక వైఖరి నుంచి దూరంగా జరిగి.. వాణిజ్య, పెట్టుబడుల వాతావరణాన్ని సంస్కరించాల్సిన అవసరం ఉందని రాజన్ అభిప్రాయపడ్డారు. తూర్పు, ఉత్తర దేశాలతోపాటు ఆర్సీఈపీ, ఆసియాన్ వంటి గ్రూపులు, చైనా, జపాన్ వంటి దేశాలతో వాణిజ్య సంబంధాలు బలోపేతం చేసుకోవాలన్నారు. బీజింగ్‌తో న్యూదిల్లీ వాణిజ్య లోటు ఉన్నా.. బ్యాలెన్స్‌గా వ్యవహరించి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.

# 'మహాభారతంలో సంజయుడిని కాదు'

## రేట్ల కోతపై ఆర్‌బీఐ గవర్నర్ ఆసక్తికర వ్యాఖ్యలు

ముంబయి: విశ్లేషకుల అంచనాలను నిజం చేస్తూ వరుసగా రెండోసారి కీలక వడ్డీ రేట్లను సవరించింది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. రెపోరేటును 0.25 శాతం మేర తగ్గించింది. ఈ మేరకు ద్రవ్యపరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా బుధవారం వెల్లడించారు. అనంతరం మీడియా సమావేశం నిర్వహించిన ఆయనకు.. భవిష్యత్తు రేట్ల కోతపై ప్రశ్న ఎదురైంది. దీనికి ఆయన ఆసక్తికర సమాధానమిచ్చారు.

గతేడాది చివర్లోనే సంజయ్ మల్హోత్రా ఆర్‌బీఐ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టారు. అప్పటి నుంచి వరుసగా రెండు సార్లు వడ్డీ రేట్ల కోతను ప్రకటించారు. దీంతో రాబోయే నెలల్లో మరిన్ని తగ్గింపులు ఉండొచ్చా? అని మీడియా ఆయనను ప్రశ్నించింది. దీనికి ఆయన బదులిస్తూ.. "వృద్ధిరేటు, ద్రవ్యోల్బణ లక్ష్యాలను చేరుకునేందుకు మానిటరీ పాలసీ, ఆర్థిక కమిటీ సమష్టిగా పనిచేస్తున్నాయి. ఇటీవల కేంద్రం కూడా బడ్జెట్‌లోనూ ఇందుకు అనుగుణంగా కొన్ని నిర్ణయాలు ప్రకటించింది. మూలధన వ్యయాన్ని పెంచడం, పన్ను రిబేట్లు వంటివి కల్పించింది. ఇప్పుడు మేం కూడా రెపో రేటును తగ్గించాం. ఇది ఎప్పటివరకు కొనసాగుతుందని నేను కూడా చెప్పలేం. ఎందుకంటే నేను కేవలం సంజయ్‌ని మాత్రమే.. మహాభారతంలో సంజయుడిని కాదు కదా..! ఆయనలా భవిష్యత్తును చూడగలిగే దివ్యదృష్టి నాకు లేదు" అని అన్నారు.

పురాణాల ప్రకారం.. మహాభారతంలో సంజయుడు కౌరవుల రాయబారిగా ఉన్నాడు. కురుక్షేత్ర యుద్ధం సమయంలో కౌరవ రాజు ధృతరాష్ట్రుడి వద్దే ఉంటూ.. తన దివ్యదృష్టితో యుద్ధభూమిలో ఏం జరుగుతుందో వివరించాడు. కురుక్షేత్రంలో కృష్ణ పరమాత్ముడు ప్రవచించిన భగవద్గీతను ధృతరాష్ట్రుడికి చెప్పాడు. అంధుడైన ధృతరాష్ట్రుడికి యుద్ధం వీక్షించే అవకాశం లేదు. దీంతో వ్యాస భగవానుడు ఆయన సన్నిహితుడైన సంజయునికి దివ్యదృష్టిని ఇచ్చాడు. సంజయునికి ధర్మనిరతునిగా పేరుంది.

**టారిఫ్‌ల గురించే ఆందోళనంతా..**

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ టారిఫ్‌ల ప్రకటనతో ప్రపంచ వాణిజ్యంపై నీలినీడలు కమ్ముకున్నాయి. చైనా వంటి దేశాలు ప్రతిగా సుంకాలు వేస్తూ అమెరికాకు చిర్రెత్తిస్తుంటే.. కొన్ని దేశాలు మాత్రం సుంకాల విషయంలో అగ్రరాజ్యంతో చర్చలకు సిద్ధమవుతున్నాయి. ఈ టారిఫ్‌లపై దేశీయంగానూ ఆందోళన వ్యక్తమవుతోంది. ఇన్నాళ్లు ద్రవ్యోల్బణం ఒత్తిడితో మానిటరీ పాలసీ విషయంలో కఠిన వైఖరిని అవలంబిస్తూ వచ్చిన ఆర్‌బీఐ.. ఇప్పుడు ద్రవ్యోల్బణం కంటే అమెరికా టారిఫ్‌లపై ఆందోళన వ్యక్తంచేస్తోంది. ఈ క్రమంలోనే 2025-26 ఆర్థిక సంవత్సరానికి తన వృద్ధి అంచనాలను 20 బేసిస్ పాయింట్లను తగ్గించి 6.5 శాతానికి పరిమితం చేసింది.

దేశ ఆర్థిక వృద్ధిపై సుంకాల ప్రభావంపై ఆందోళన చెందుతున్నట్లు ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా పేర్కొన్నారు. ఎంపీసీ నిర్ణయాల వెల్లడి సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు.

## ఆర్‌బీఐ మళ్లీ గుడ్‌న్యూస్.. వడ్డీరేట్లు మరో 0.25% తగ్గింపు



ముంబయి: విశ్లేషకుల అంచనాలను నిజం చేస్తూ కీలక వడ్డీ రేట్లను ఆర్‌బీఐ మళ్లీ సవరించింది. వరుసగా రెండోసారి రెపో రేటును 0.25 శాతం మేర తగ్గించింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన కమిటీ నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా బుధవారం వెల్లడించారు. దీంతో రెపో రేటు 6.25 శాతం నుంచి 6 శాతానికి దిగొచ్చింది. ఈ ఏడాది ఫిబ్రవరిలోనూ కీలక వడ్డీరేట్లను కేంద్ర బ్యాంకు 25 బేసిస్ పాయింట్లు తగ్గించిన సంగతి తెలిసిందే.

తగ్గింపు నిర్ణయానికి 'మానిటరీ పాలసీ కమిటీ' ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినట్లు ఆర్‌బీఐ గవర్నర్ వెల్లడించారు. ఈ సందర్భంగా స్థిర విధానం నుంచి సర్దుబాటు వైఖరికి మరాలని కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు. వడ్డీరేటు తగ్గింపుతో గృహ, వాహన, ఇతర రుణాల వడ్డీరేట్లు తగ్గే అవకాశం ఉంది.

## చెన్నై సమీపంలో డిక్సన్ టెక్నాలజీస్ రూ.1000 కోట్ల పెట్టుబడి

ఎలక్ట్రానిక్స్ తయారీ సేవల సంస్థ డిక్సన్ టెక్నాలజీస్..చెన్నై సమీపంలో రూ.1,000 కోట్లతో పర్సనల్ కంప్యూటర్స్, ల్యాప్‌టాప్‌లు తయారీకి సంబంధించిన యూనిట్ ఏర్పాటు చేయనుంది. ఈ రోజు(బుధవారం) తమిళనాడు ప్రభుత్వంతో ఒక అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది. పొరుగున ఉన్న కాంచీపురం జిల్లాలోని ఒరగడం వద్ద ఏర్పాటు చేయనున్న ఈ కర్మాగారం వల్ల ఈ ప్రాంతంలో 5,000 ఉద్యోగులకు ఉపాధి కలగనుందని అంచనా వేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. ఒప్పందం ప్రకారం, డిక్సన్ టెక్నాలజీస్ చెన్నైకు దక్షిణంగా 45 కి.మీ దూరంలో ఉన్న ఒరగడంలోని ఇండోస్పేస్ ఇండస్ట్రియల్ పార్క్‌లో కంప్యూటర్స్‌కు సంబంధించిన ఉత్పత్తులను తయారు చేయనుంది. ఈ కర్మాగారం ల్యాప్‌టాప్‌లు, పర్సనల్ కంప్యూటర్ల ఉత్పత్తితో పాటు ఇతర కంపెనీలకు ఎలక్ట్రానిక్ తయారీ సేవలను కూడా అందిస్తుంది.

## ఆర్‌బీఐ వడ్డీ రేట్లు తగ్గించినా.. నష్టాల్లోనే సూచీలు



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. వృద్ధికి ఊతం ఇచ్చేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించడంతో పాటు మరిన్ని కోతలు ఉంటాయని సంకేతాలు ఇచ్చినా సూచీల నష్టాలు కొనసాగాయి. అమెరికా సుంకాల వల్ల నెలకొన్న వాణిజ్య యుద్ధ భయాలు, తద్వారా వృద్ధి నెమ్మదిస్తుందన్న ఆందోళనల ముందు ఆర్‌బీఐ నిర్ణయాలు పెద్దగా ప్రభావం చూపలేకపోయాయి. ఈ క్రమంలోనే అంతర్జాతీయ మార్కెట్లతో పాటు మన మార్కెట్లూ నష్టాల్లో ముగిశాయి. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలదీ అదే బాట. నిఫ్టీ ఐటీ, ఫార్మా, పీఎస్‌యూ బ్యాంక్, రియల్టీ, హెల్త్‌కేర్ సూచీలు ప్రధానంగా నష్టాలు ఎదుర్కొన్నాయి.

సెన్సెక్స్ ఉదయం 74,103.83 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 74,227.08) వద్ద నష్టాల్లోనే ప్రారంభమయ్యాయి. ఆరంభంలో ఒడుదొడుకులు ఎదుర్కొంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. చివరికి 379.93 పాయింట్ల నష్టంతో 73,847.15 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 136.70 పాయింట్ల నష్టంతో 22,399 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 86.69గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, టెక్ మహీంద్రా, ఎల్‌అండ్‌టీ, టాటా స్టీల్, సన్‌ఫార్మా షేర్లు నష్టాల్లో ముగిశాయి. నెస్లే ఇండియా, హిందుస్థాన్ యూనిలీవర్, టైటాన్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 60 డాలర్లకు చేరగా.. బంగారం ఔన్సు 3063 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## మర్చంట్ లావాదేవీల పరిమితి పెంచుకోవచ్చు.. ఆర్‌బీఐ అనుమతి

ముంబయి: డిజిటల్ చెల్లింపులకు సంబంధించి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. వ్యాపారులకు వ్యక్తులు చేసే పీ2ఎం చెల్లింపుల పరిమితిని యూజర్ల అవసరాలకు అనుగుణంగా పెంచుకోవచ్చని తెలిపింది. ఈ మేరకు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు ఆర్‌బీఐ అనుమతి కల్పించింది.

ఆర్‌బీఐ ద్వైమాసిక ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను కేంద్ర బ్యాంకు గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. ఈ సందర్భంగా యూపీఐ చెల్లింపులపై తీసుకున్న నిర్ణయాన్ని ప్రకటించారు. "వినియోగాన్ని పెంచి యూపీఐ వ్యవస్థను మరింత సమర్థంగా మార్చేందుకు మేం ఈ ప్రతిపాదన చేస్తున్నాం. బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలతో చర్చించి.. యూజర్ల అవసరాలకు అనుగుణంగా పీ2ఎం లావాదేవీల పరిమితిని NPCI పెంచుకోవచ్చు" అని ఆర్‌బీఐ గవర్నర్ వెల్లడించారు. అయితే, ఈ పెంపు వల్ల పొంచి ఉన్న ముప్పుల నుంచి తగిన రక్షణ చర్యలు కూడా తీసుకోవాల్సిన అవసరం ఉందని మల్హోత్రా గుర్తు చేశారు. అంతేగాక, ఈ పరిమితులపై ఎన్‌పీసీఐ నిబంధనలకు లోబడి నిర్ణయం తీసుకునే హక్కు బ్యాంకులకు ఉంటుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం వ్యక్తుల నుంచి వ్యక్తులకు చేసే పర్సన్ టు పర్సన్ , పర్సన్ టు మర్చెంట్ యూపీఐ లావాదేవీలపై రూ.లక్ష వరకు పరిమితి ఉంది. అయితే, కొన్ని ప్రత్యేక అవసరాల కోసం పీ2ఎం చెల్లింపులపై రూ. 2లక్షలు, రూ. 5లక్షల వరకు పరిమితి ఉంది.

## సామాన్యుల సంపద ధనికుల జేబుల్లోకి.. ఖర్గే కీలక వ్యాఖ్యలు



దేశంలో గుత్తాధిపత్యం కారణంగా సామాన్యుల సంపద ధనికుల జేబుల్లోకి వెళ్తోందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పేర్కొన్నారు. బుధవారం గుజరాత్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్ మెమోరియల్ వద్ద నిర్వహించిన అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు.

'ఎన్నికల సంస్థలతో సహా అన్నింటిలోనూ కేంద్రం జోక్యం చేసుకుంటోంది. అన్నిచోట్లా తన ఆధిపత్యాన్ని నెలకొల్పుతోంది. ఎలక్ట్రానిక్ టెక్నాలజీ కారణంగా ఎన్నికల్లో మోసాలు జరుగుతున్నాయి. ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలు ఈవీఎంలను వదిలి బ్యాలెట్ వైపు మొగ్గు చూపుతున్నాయి. ప్రపంచంలో ఎక్కడా ఈవీఎంలు అందుబాటులో లేవు. 140 కోట్ల మంది ప్రజలు ప్రజాస్వామ్యాన్ని నమ్ముతున్నారు. త్వరలోనే ఈ దేశ యువత మేలుకొని బ్యాలెట్‌లకు మద్దతుగా ఈవీఎంలకు వ్యతిరేకంగా తమ గొంతు వినిపిస్తారు' అని ఖర్గే పేర్కొన్నారు.

భారత్‌పై అమెరికా 26 శాతం సుంకాలను ప్రకటించిన సంగతి తెలిసిందే. ఖర్గే దీన్ని ప్రస్తావిస్తూ.. సుంకాలపై పార్లమెంటులో చర్చించాలని తాము పట్టుబట్టినా.. వారు పట్టించుకోలేదన్నారు. నిరుద్యోగం కారణంగా విదేశాలకు వెళ్తున్న యువతను బంధించి వెనక్కి పంపించడంపై ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. ఈ విషయంపై ప్రధాని మోదీ మౌనంగా ఉండటాన్ని తప్పుబట్టారు. ఈక్రమంలోనే ఆయన మోదీపై తీవ్ర విమర్శలు చేశారు.

## బిహార్‌లో పిడుగుల బీభత్సం.. 13 మంది మృతి

పట్నా: బిహార్‌లో పలు జిల్లాల్లో ఈదురు గాలులు, వడగళ్ల వాన బీభత్సం సృష్టించాయి. బుధవారం ఉదయం రాష్ట్రంలోని నాలుగు జిల్లాల పరిధిలో పిడుగులు పడి 13 మంది ప్రాణాలు కోల్పోయారు. బెగూసరాయ్, దర్‌బంగా జిల్లాల్లో వేర్వేరు ఘటనల్లో తొమ్మిది మంది మృతి చెందారు. మధుబనీలో ముగ్గురు చనిపోగా ఇందులో ఒకే కుటుంబానికి చెందిన తండ్రి, కుమార్తె ఉన్నారు. సమస్తిపుర్‌లో ఓ వ్యక్తి పిడుగుపాటు వల్ల చనిపోయినట్లు ముఖ్యమంత్రి కార్యాలయం వెల్లడించింది. ఈ ఘటనపై సంతాపం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్.. బాధిత కుటుంబాలకు రూ.4లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. విపత్తు నిర్వహణ శాఖ జారీ చేసే సూచనల ప్రకారం నడచుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇదిలాఉంటే, బిహార్ ఆర్థిక సర్వే (2024-25) ప్రకారం 2023లో పిడుగుపాటు కారణంగా రాష్ట్రంలో 275 మంది ప్రాణాలు కోల్పోయారు.

## కంపెనీలను అమెరికాకు తరలించండి : ట్రంప్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధిస్తున్న సుంకాలతో ప్రపంచ దేశాలు కలవరపడుతున్నాయి. దీటుగా స్పందిస్తున్న చైనా, కెనడా వంటి దేశాలు మాత్రం ప్రతీకార సుంకాలు విధిస్తున్నాయి. ఈ క్రమంలో తాజాగా స్పందించిన అధ్యక్షుడు ట్రంప్.. కంపెనీ కార్యకలాపాలను అమెరికాకు తరలించాలని దిగ్గజ సంస్థలకు పిలుపునిచ్చారు. టారిఫ్‌ల సమస్య ఉండదని, వేగంగా అనుమతులు జారీ చేస్తామని హామీ ఇచ్చే ప్రయత్నం చేశారు.

"మీ కార్యకలాపాలను అమెరికాకు తరలించేందుకు ఇది గొప్ప సమయం. యాపిల్ సహా ఇతర అనేక కంపెనీలు ఇప్పటికే మొదలుపెట్టాయి. జీరో టారిఫ్‌లు, తక్షణమే విద్యుత్/ఇంధన అనుమతులు, పర్యావరణ అనుమతుల్లో ఎటువంటి ఆలస్యం ఉండదు. వేచి చూడొద్దు.. తక్షణమే మొదలుపెట్టండి" అని ట్రంప్ పేర్కొన్నారు. వాణిజ్య సుంకాలు విధించడం మంచి విషయమని జేపీ మోర్గాన్ ఛేజ్ సీఈఓ జామీ డిమోన్ గతంలో చెప్పిన విషయాన్ని ట్రంప్ గుర్తుచేశారు. అంతా సవ్యంగానే సాగుతోందని, అమెరికా గతంలో కంటే గొప్పగా పని చేస్తోందన్నారు.



## అమెరికా ఉత్పత్తులపై చైనా 84% సుంకం!

ట్రేడ్ వార్‌లో అమెరికా- చైనా ఢీ అంటే ఢీ అంటున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (%ఱశీఝశ్రీస్ తీబఎజూ%) మొదలు పెట్టిన సుంకాల యుద్ధాన్ని చైనా కూడా అదే స్థాయిలో తిప్పికొడుతోంది. డ్రాగన్ దేశం నుంచి వచ్చే వస్తువులపై ట్రంప్ 104 శాతం సుంకం విధించిన నేపథ్యంలో అమెరికా ఉత్పత్తులపై తాము 84 శాతం సుంకం విధిస్తున్నట్లు బీజింగ్ తాజాగా ప్రకటించింది. ఏప్రిల్ 10వ తేదీ నుంచి ఈ సుంకాలు అమల్లోకి వస్తాయని చైనా ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకటించింది.

ఇటీవల చైనాపై అమెరికా ప్రతీకార సుంకాలు విధించడంతో ఆ దేశం నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 34 శాతం అదనపు సుంకం విధించాలని చైనా కూడా నిర్ణయించింది. దీంతో భగ్గుమన్న ట్రంప్.. ఏప్రిల్ 8లోగా చైనా తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని హెచ్చరించారు. లేకుంటే అదనంగా మరో 50 శాతం ప్రతీకార సుంకం విధిస్తానన్నారు. ఇచ్చిన గడువులోగా చైనా స్పందించకపోవడంతో తాను చెప్పినట్లుగానే చేశారు. గతంలో విధించిన 54 శాతానికి అదనంగా 50 శాతం జోడించడంతో చైనాపై విధించిన సుంకాలు 104 శాతానికి చేరుకున్నాయి. అమెరికా అహంకారంతో వ్యవహరిస్తోందని, బెదిరింపులకు పాల్పడుతోందని చైనా ఆరోపించింది. ప్రతిగా మరో 50 శాతం సుంకాలను పెంచుతున్నట్లు ప్రకటించింది.

# రఫేల్ మెరైన్ ఫైటర్ల డీల్‌కు సై..



భారత నౌకాదళానికి అత్యాధునిక ఫైటర్ జెట్లను సమకూర్చేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఫ్రాన్స్ నుంచి 26 రఫేల్ మెరైన్ ఫైటర్ విమానాల కొనుగోలు డీల్‌కు భారత్ అంగీకరించింది. ఈమేరకు రక్షణశాఖ వర్గాలను ఉటంకిస్తూ ఓ ఆంగ్ల వార్త సంస్థ పేర్కొంది. ఈ డీల్ మొత్తం విలువ రూ.63,000 వేల కోట్లుగా అంచనా వేస్తున్నారు. దీనిపై అతి త్వరలోనే సంతకాలు చేసే అవకాశాలున్నాయి. ఈ ఒప్పందం ప్రకారం 22 సింగిల్ సీటర్ విమానాలు, శిక్షణ కోసం నాలుగు ట్విటన్ సీటర్ విమానాలను భారత్ కొనుగోలు చేయనుంది. దీంతోపాటు వీటి నిర్వహణ, స్పేర్లు, లాజిస్టికల్ సపోర్ట్, శిక్షణకు సంబంధించిన అంశాలు కూడా దీనిలో ఉండనున్నాయి. ఆఫ్‌సెట్ నిబంధన కింద దేశీయంగా కొన్ని విడిభాగాలు తయారుచేయాలనే షరతు కూడా ఇందులో ఉన్నట్లు సమాచారం. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ ఈ డీల్‌కు ఆమోదముద్ర వేసింది.

దేశీయంగా అభివృద్ధి చేసిన విమాన వాహక నౌకపై ఈ రఫేల్ మెరైన్‌లను మోహరించాలని భారత్ భావిస్తోంది. ఇది సముద్ర జలాల్లో మన దేశ నౌకాదళ శక్తిని గణనీయంగా పెంచనుంది. రఫేల్‌లో మెరైన్ శ్రేణి విమానాలను నౌకాదళాల అవసరాలను దృష్టిలోఉంచుకొని అభివృద్ధి చేశారు. దీని ల్యాండింగ్ గేర్ భిన్నంగా ఉండటంతోపాటు.. అరెస్టర్ హుక్స్, చిన్న రన్‌వేపై టేకాఫ్ అయ్యేలా ప్రత్యేకమైన ఎయిర్ ఫ్రేమ్ వంటి వాటిల్లో వాడారు. ఇప్పటికే ఇది పలు పోరాటాల్లో తన శక్తిని చాటుకొంది. దీనిలో అత్యాధునిక ఏవియానిక్స్, ఆయుధాలు వంటి ఫీచర్లు ఉన్నాయి.

ఈ విమానం ఒప్పందం కుదిరిన నాటినుంచి నాలుగేళ్లకు మన నౌకాదళానికి అందటం మొదలుకానున్నాయి. తొలిబ్యాచ్ 2029లో రావొచ్చని.. 2031 నాటికి మొత్తం చేతికొచ్చే అవకాశాలున్నాయి. ఈ విమానాలు ఐఎన్‌ఎస్ విక్రమాదిత్య, ఐఎన్‌ఎస్ విక్రాంత్‌పై వినియోగించనున్నారు. ఇప్పటికే ఉన్న మిగ్ 29కే విమానాల స్థానాలను ఇవి భర్తీ చేయనున్నాయి. భారత్-ఫ్రాన్స్ ప్రభుత్వాలు ఈ డీల్‌పై సంతకాలు చేయనున్నాయి. డసాల్ట్ నుంచి డెలివరీ డెడ్‌లైన్లు, నిర్వహణ ఇతర అంశాలు సకాలంలో పూర్తయ్యేలా ఫ్రెంచి ప్రభుత్వమే చూస్తుంది.

## రష్యా విక్టరీ డే పరేడ్.. ప్రధాని నరేంద్రమోదీకి ఆహ్వానం

మాస్కో: మే 9న నిర్వహించే విక్టరీ డే పరేడ్ వేడుకల్లో పాల్గొనాలని భారత ప్రధాని నరేంద్ర మోదీకి రష్యా ఆహ్వానం పంపింది. ఈ మేరకు ఆ దేశ ఉప విదేశాంగ శాఖ మంత్రి ఆండ్రీ రుడెంకో వెల్లడించారు. రెండో ప్రపంచయుద్ధంలో నాజీ జర్మనీపై విజయానికి గుర్తుగా ఏటా 'విక్టరీ డే'(మే 9న)ని రష్యా నిర్వహిస్తుంది. జర్మనీపై విజయం సాధించి 80 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు రష్యా ఏర్పాట్లు చేస్తోంది.



ఈ వేడుకలకు భారత ప్రధాని నరేంద్ర మోదీ హాజరవుతారని తాము ఆశిస్తున్నట్లు ఆండ్రీ రుడెంకో తెలిపారు. ఇప్పటికే ఆహ్వానం పంపినట్లు.. పర్యటనకు సంబంధించి ఏర్పాట్లు జరుగుతున్నట్లు ఓ రష్యన్ వార్తా సంస్థ కూడా వెల్లడించింది. ఈ వేడుకల్లో పాల్గొనాలని రష్యా తమ మిత్ర దేశాలకు ఆహ్వానాలు పంపింది.

ఇక ప్రధాని మోదీ రష్యాలో గత ఏడాది జులైలో పర్యటించారు. దాదాపు ఐదేళ్ల తర్వాత ఆ దేశ పర్యటన చేపట్టారు. 2019లో వ్లాడివోస్టాక్‌లో జరిగిన ఆర్థిక సదస్సుకు ఆయన హాజరయ్యారు. గత పర్యటన సందర్భంగా భారత్‌లో పర్యటించాలని రష్యా అధ్యక్షుడు పుతిన్ ను మోదీ ఆహ్వానించారు. మోదీ ఆహ్వానాన్ని పుతిన్ అంగీకరించినప్పటికీ.. పర్యటన తేదీలు ఇంకా ఖరారు కాలేదు. ఇక పుతిన్, మోదీలు తరచూ ఫోన్‌లో వివిధ అంశాలపై సంభాషించుకుంటారన్న విషయం తెలిసిందే. అంతర్జాతీయ వేదికలపై కూడా ఇరువురు నేతలు సమావేశమవుతారు.

### వృద్ధ కార్మికురాలికి ఆదాయపు పన్ను నోటీసు..!

లఖ్‌నవూ: ఎక్కువ మొత్తంలో డబ్బు సంపాదించే వారు ఆదాయ పన్ను చెల్లించడం సాధారణం. కానీ, ఉత్తరప్రదేశ్‌లో మాత్రం అనూహ్య ఘటన చోటు చేసుకుంది. ఓ నిరుపేద వృద్ధురాలికి ఏకంగా రూ. 4 కోట్లకు పైగా ఆదాయం ఉందని అందుకు సంబంధించి రిటర్న్ దాఖలు చేయాలంటూ అధికారులు నోటీసులు జారీ చేయడం చర్చనీయాంశంగా మారింది. అసలేం జరిగిందంటే..?

సబ్రా అనే వృద్ధురాలు జస్రన పట్టణంలోని మురికివాడలో తన భర్తతో కలిసి నివాసం ఉంటోంది. వీరిద్దరు దినసరి కూలీలుగా పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. అయితే.. 2020-21 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 2021-22 ఏడాదికి రూ. 4.88 కోట్లకు పైగా ఆదాయంపై పన్ను కట్టాలని నోటీసులు జారీ చేశారు. ఆమెకు చదవడం రాకపోవడంతో నాడు ఆ నోటీసులకు స్పందించలేదు. అయితే.. పన్ను చెల్లింపులు చేయకపోవడంతో అధికారులు మరోసారి నోటీసులు జారీ చేశారు. 2021- 22 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆదాయ పన్నుపై రిటర్న్ దాఖలు చేయాలని సూచించారు. పన్ను ఎందుకు చెల్లించలేదు.. వివరణ ఇవ్వాలని లేఖలో కోరారు. పోస్టుమాన్ సాయంతో విషయం తెలుసుకున్న వృద్ధ దంపతులు కంగుతిన్నారు. ఆదాయపు పన్ను అంటే ఏమిటో కూడా తనకు తెలియదని వాపోయిందామె. ఈ ఘటనపై న్యాయవాది సంజయ్ జైన్ మీడియాతో మాట్లాడారు. ఇటీవల నోటీసులు జారీ చేసే సమయంలో తప్పులు జరుగుతున్నాయన్నారు. ఆ కారణంగానే ఆమెకు ఈ నోటీసులు అంది ఉండవచ్చన్నారు. అయితే.. ఒకవేళ ఇది ఆధార్ ఫోర్జరీకి సంబంధించిన అంశం కూడా అయి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు.



### '2040 నాటికి చంద్రుడిపైకి భారత వ్యోమగామి..

**2035 నాటికి సొంత స్పేస్ స్టేషన్'**

చంద్రయాన్ శ్రేణి ప్రయోగాలతో ప్రపంచానికి తన సత్తాను చూపిన భారత్.. జాబిల్లిపై సొంత వ్యోమగామిని దించేందుకు ప్రణాళికలు రచిస్తోంది. 2040 నాటికి చంద్రుడిపై భారత వ్యోమగామి కాలుమోపుతాడని కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డా. జితేంద్ర సింగ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఓ ఆంగ్ల ఛానల్ ఏర్పాటు చేసిన 'రైజింగ్ భారత్ సమ్మిట్ 2025'లో ఆయన పాల్గొన్నారు. భారత అంతరిక్ష భవిష్యత్ ప్రణాళికలపై మాట్లాడారు. భారత్ తన సొంత అంతరిక్ష కేంద్రం 'భారత్ స్పేస్ స్టేషన్'ను 2035 నాటికి సమకూర్చుకుంటుందని ఆయన వెల్లడించారు.

ఇక చంద్రయాన్-3 మిషన్‌లో భాగంగా ప్రజ్ఞాన్ రోవర్ చంద్రుడి దక్షిణ ధ్రువంపై విజయవంతంగా దిగిన విషయం తెలిసిందే. భారత వైజ్ఞానిక సత్తాను ఇది ప్రపంచానికి చాటింది. దీంతో చంద్రుడిపై సాఫ్ట్ ల్యాండింగ్ చేసిన నాలుగో దేశంగా భారత్ అవతరించింది. చంద్రుని దక్షిణ ధ్రువానికి చేరుకున్న తొలి దేశంగా రికార్డు సృష్టించింది. ఇప్పుడు చంద్రయాన్-4పై దృష్టిసారించింది. చంద్రుడి ఉపరితల నమూనాలను భూమికి తీసుకొచ్చేందుకు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ప్రతిష్ఠాత్మక చంద్రయాన్-4 ప్రయోగాన్ని 2027లో చేపట్టనున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా ఎల్‌వీఎం-3 రాకెట్‌ను కనీసం రెండుసార్లు ప్రయోగించి.. చంద్రయాన్-4 మిషన్‌కు సంబంధించిన ఐదు భిన్న భాగాలను నింగిలోకి పంపిస్తారు. వాటిని కక్ష్యలోనే బిగిస్తారు.

## భారతదేశంలో ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతున్నామని పాకిస్థాన్‌లో బహిరంగంగా ప్రకటించే వ్యక్తులు

**దానిని పాక్ ప్రజలే అంగీకరిస్తున్నారు**

**ఉగ్రవాదంపై జైశంకర్ వ్యాఖ్యలు**

పాకిస్థాన్‌పై భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్. జైశంకర్ విరుచుకుపడ్డారు. భారత్‌లో ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతున్నామని ఆ దేశంలోని పలువురు ప్రజలు బహిరంగంగా.. గర్వంగా చెబుతున్నారన్నారు. న్యూస్18 రైజింగ్ భారత్ సమ్మిట్‌లో భాగంగా మంత్రి మాట్లాడారు.

"ఇదంతా నేను చెప్పాల్సిన పనిలేదు. కళ్లకు కనిపిస్తోంది. వారే చెప్తున్నారు కూడా. భారతదేశంలో ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతున్నామని బహిరంగంగా ప్రకటించే వ్యక్తులు పాకిస్థాన్‌లో ఉన్నారు. ఇవి ఊహాగానాలు కాదు.. వారు గర్వంగా చెప్తోన్న విషయమిది. మీరొక టెర్రరిజం ఇండస్ట్రీని ప్రారంభిస్తే.. అదే మిమ్మల్ని దెబ్బతీస్తుందని ఎంతోమంది చెప్పారు. ఇప్పుడు మనం చూస్తున్నది అదే. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం వల్ల నేడు పాక్ మూల్యం చెల్లించుకుంటోంది. నేను మీతో ఉదయం మంచిగా ఉండి.. రాత్రికి మీ ఇంటిపై వచ్చి దాడి చేస్తే మీకు ఓకేనా..? అలాంటివారితో కలిసి ఉంటారా..?" అని విదేశాంగమంత్రి ప్రశ్నించారు.

26/11 ముంబయి దాడుల్లో కీలక సూత్రధారి అయిన తహవూర్ రాణా అప్పగింతపై మంత్రి స్పందించారు. "ఈ అంశంలో కొత్తగా చెప్పడానికి ఏమీలేదు. అమెరికా కోర్టుల నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం" అని తెలిపారు. బలోచిస్థాన్‌లోని అస్థిరతపై మాట్లాడేందుకు నిరాకరించారు. రాణా పాకిస్థాన్‌కు చెందిన కెనడా జాతీయుడు. అతడిని తిరిగి అప్పగించేందుకు భారత్ కొన్నేళ్లుగా ప్రయత్నాలు చేసింది. అప్పగింతను సవాల్ చేసిన రాణా.. న్యాయపరంగా ఉన్న అన్ని అవకాశాలను ఉపయోగించుకున్నా ప్రయోజనం లేకపోయింది. అతడిని తీసుకుని భారతీయ అధికారుల బృందం ప్రత్యేక విమానంలో ఇండియాకు తిరుగు పయనమైనట్లు తెలుస్తోంది. ఈ రాత్రికి లేదా రేపు తెల్లవారుజామున ఆ విమానం భారత్‌కు చేరుకోనున్నట్లు సమాచారం.



ఇదిలాఉంటే.. పాక్‌ను ఉద్దేశించి జైశంకర్ గతంలోనూ ఈతరహా వ్యాఖ్యలు చేశారు. "మన పొరుగున ఉన్న పాకిస్థాన్ సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహించింది. ఇప్పుడు అదే వారి పాలిట శాపమైంది. సీమాంతర ఉగ్రవాదాన్ని అణచివేయాలని భారత్ సహా పలు దేశాలు కోరుతున్నాయి" అని అన్నారు.

**భారత్-చైనా సంబంధాలపై..**

ఈ సందర్భంగా డ్రాగన్‌తో సంబంధాలపై జైశంకర్ మాట్లాడుతూ.. అవి సానుకూల దిశలో పయనిస్తున్నాయని అన్నారు. రెండు దేశాల సంబంధాలను సాధారణ స్థితికి తీసుకువచ్చేందుకు ఎంతో కృషి చేయాల్సి ఉందనే అభిప్రాయం వ్యక్తంచేశారు. 2020లో తూర్పు లద్దాఖ్‌లోని గల్వాన్ లోయలో ఇరు దేశాల జవాన్ల మధ్య జరిగిన ఘర్షణతో సంబంధాలు దిగజారాయి. తర్వాత సైనిక, దౌత్యపరమైన చర్చల ఫలితంగా కీలక గస్తీ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. దాని ప్రకారం.. 2020 నాటి యథాస్థితి ఎల్‌ఏసీ వెంబడి ఇక కొనసాగనుంది.



## చాహల్ కథలో ఆమె చిత్రం!

ముంబయి: టీమ్ఇండియా సీనియర్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్.. తన భార్య ధనశ్రీ వర్మ నుంచి విడిపోయిన కొంత కాలానికే రేడియో జాకీ అయిన మహ్వాష్ అనే అమ్మాయితో కలిసి ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్ చూస్తూ కనిపించడం చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. వీరిద్దరూ ప్రేమలో ఉన్నారంటూ సామాజిక మాధ్యమాల్లో ఊహాగానాలు చెలరేగగా.. చాహల్, మహ్వాష్‌లిద్దరూ ఈ ప్రచారాన్ని ఖండించారు. అయితే తాజాగా చాహల్.. ఆమె ఫొటోను ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో పోస్ట్ చేయడం అందరి దృష్టినీ ఆకర్షించింది. తనతో మహ్వాష్ సెల్ఫీ తీస్తున్న ఫొటో ప్రతిబింబాన్ని అతను పోస్ట్ చేశాడు. కాసేపటికే మహ్వాష్ ఈ ఫొటోను తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పంచుకుంది. అంతే కాక.. "ఇది మీ వాళ్లకు అన్ని వేళలా మద్దతుగా నిలుస్తూ, వారి వెనుక దృఢంగా నిలుస్తున్నందుకు. నీ కోసం మేమందరం ఉన్నాం" అని వ్యాఖ్య కూడా జోడించింది మహ్వాష్. ఈ ఫొటో కింద చాహల్ సైతం కామెంట్ పెట్టాడు. "మీరు నా వెన్నెముక. నేను ఎంతో ఉన్నత స్థాయిలో నిలిచేందుకు సహకరిస్తున్న మీకందరికీ కృతజ్ఞతలు" అని అతనన్నాడు.

## సింధు, లక్ష్య శుభారంభం







నింగ్‌బో (చైనా): ప్రతిష్టాత్మక ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్స్‌లో భారత స్టార్ షట్లర్లు పి.వి.సింధు, లక్ష్యసేన్ శుభారంభం చేశారు. భారత సీనియర్ ఆటగాడు హెచ్.ఎస్.ప్రణయ్ తొలి రౌండ్లోనే ఇంటిముఖం పట్టాడు. బుధవారం మహిళల సింగిల్స్‌లో హోరాహోరీగా సాగిన ఆరంభ మ్యాచ్‌లో సింధు 21-15, 21-19తో ఎస్తేర్ నురుమి (ఇండొనేసియా)పై విజయం సాధించింది. రెండో రౌండ్లో సింధుకు కఠిన సవాలు ఎదురు కానుంది. గురువారం ఆమె ప్రపంచ నంబర్‌వన్ యమగూచి (జపాన్)ను ఢీకొనబోతోంది. మరోవైపు మాళవిక బాన్సోద్, ఆకర్షి కశ్యప్, అనుపమ ఉపాధ్యాయ తొలి రౌండ్లోనే ఇంటిముఖం పట్టారు. ఆకర్షి 13-21, 7-21తో ప్రపంచ నంబర్.3 క్రీడాకారిణి హాన్ యు (చైనా) చేతిలో, అనుపమ 13-21, 14-21తో ప్రపంచ నంబర్.13 రచనోక్ ఇంతానన్ (థాయ్‌లాండ్) చేతిలో, మాళవిక 14-21, 8-21తో గావ్ ఫాంగ్ (చైనా) చేతిలో పరాజయం పాలయ్యారు. మహిళల డబుల్స్‌లో ప్రియ కొంజెంగ్‌బామ్-శ్రుతి మిశ్రా జోడీ 11-21, 13-21తో షువో యున్ సంగ్-చియెన్ హుయ్ యు (చైనీస్ తైపీ) జంట చేతిలో ఓటమి చవిచూసింది.

## మెరిసిన సుదర్శన్

# గుజరాత్ విజయం

అహ్మదాబాద్: గుజరాత్ టైటాన్స్ అదరగొట్టింది. బుధవారం 58 పరుగుల తేడాతో రాజస్థాన్ రాయల్స్‌పై ఘనవిజయం సాధించింది. సాయి సుదర్శన్ (82బీ 53 బంతుల్లో 8ఐ4, 3ఐ6) మెరవడంతో మొదట గుజరాత్ 6 వికెట్ల నష్టానికి 217 పరుగులు చేసింది. జోఫ్రా ఆర్చర్ (1/30) బంతితో రాణించాడు. తీక్షణ, తుషార్ చెరో రెండు వికెట్లు పడగొట్టినా... భారీగా పరుగులిచ్చారు. ఛేదనలో రాజస్థాన్ తేలిపోయింది. ప్రసిద్ధ్ కృష్ణ (3/24), రషీద్ ఖాన్ (2/37), సాయికిశోర్ (2/20) విజృంభించడంతో 19.2 ఓవర్లలో 159 పరుగులకే ఆలౌటైంది. హెట్మయర్ (52బీ 32 బంతుల్లో 4ఐ4, 3ఐ6), సంజు శాంసన్ (41బీ 28 బంతుల్లో 4ఐ4, 2ఐ6) ప్రయత్నం సరిపోలేదు.

**రాయల్స్ తడబాటు:** భారీ లక్ష్య ఛేదనలో బలమైన ఆరంభం అవసరం కాగా.. రాయల్స్ తడబడింది. మూడు ఓవర్లయినా కాకముందే యశస్వి జైస్వాల్ (6), నితీష్ రాణా (1) పెవిలియన్ బాట పట్టారు. శాంసన్, రియాన్ పరాగ్ (26బీ 14 బంతుల్లో 1ఐ4, 3ఐ6) ధనాధన్ బ్యాటింగ్ చేయడంతో 6 ఓవర్లలో 57/2తో రాజస్థాన్ కోలుకుంది. కానీ పరాగ్‌ను ఖెజ్రోలియా ఔట్ చేయడం, ఆ వెంటనే ధ్రువ్ జురెల్ (5) కూడా వెనుదిరగడంతో ఆ జట్టు ఇబ్బందుల్లో పడింది. ఆ దశలో ధాటిగా బ్యాటింగ్ చేసిన శాంసన్.. హెట్‌మయర్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను నడిపించాడు. 12 ఓవర్లలో 115/4తో రాయల్స్ పోటీలోకి వచ్చింది. సాధించాల్సిన స్కోరు ఎక్కువే ఉన్నా.. నిలదొక్కుకున్న బ్యాటర్లు శాంసన్, హెట్‌మయర్ క్రీజులో ఉండడంతో రాజస్థాన్ రేసులో నిలిచింది. కానీ శాంసన్‌ను ప్రసిద్ధ్ ఔట్ చేయడంతో గుజరాత్ పట్టుబిగించింది. శుభమ్ దూబె (1)ను రషీద్ ఖాన్ వెంటనే వెనక్కి పంపాడు. రాజస్థాన్ సాధించాల్సిన రన్‌రేట్ బాగా పెరిగిపోయింది. ఆఖరి అయిదు ఓవర్లలో 79 పరుగులు చేయాల్సిన పరిస్థితి. చాలా కష్టమే అయినా హెట్‌మయర్ క్రీజులో ఉండడంతో ఆ జట్టులో ఏదో చిన్న ఆశ. కానీ 16వ ఓవర్లో అతడితో పాటు ఆర్చర్‌ను ఔట్ చేసిన ప్రసిద్ధ్, మ్యాచ్‌ను పూర్తిగా గుజరాత్ చేతుల్లోకి తెచ్చాడు. ఆ తర్వాత ఆ జట్టు గెలుపు లాంఛనమే.




**సుదర్శన్ మళ్లీ..:** సూపర్ ఫామ్‌లో ఉన్న ఓపెనర్ సుదర్శన్ మరోసారి సత్తా చాటాడు. అతడు ఇన్నింగ్స్‌కు వెన్నెముకలా నిలవడంతో అంతకుముందు గుజరాత్ భారీ స్కోరు సాధించింది. అద్భుతమైన టైమింగ్‌తో షాట్లు ఆడిన సుదర్శన్.. విలువైన భాగస్వామ్యాలతో తన జట్టును బలమైన స్థితిలో నిలిపాడు. అతడు బట్లర్ (36బీ 25 బంతుల్లో 5ఐ4)తో రెండో వికెట్‌కు 80, షారుఖ్ ఖాన్ (36బీ 20 బంతుల్లో 4ఐ4, 2ఐ6)తో మూడో వికెట్‌కు 62 పరుగులు జోడించాడు. సీజన్‌లో మూడో అర్ధశతకాన్ని నమోదు చేశాడు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్.. రెండో ఓవర్లోనే ఓపెనర్ గిల్ (2) వికెట్‌ను కోల్పోయింది. ఓ ఇన్‌స్వింగింగ్ డెలివరీతో ఆర్చర్ అతణ్ని బౌల్డ్ చేశాడు. కానీ చక్కగా బ్యాటింగ్ చేసిన సుదర్శన్.. రాజస్థాన్‌కు తమ జట్టుపై ఒత్తిడి పెంచే అవకాశమివ్వలేదు. తొలి 11 బంతుల్లో 11 పరుగులే చేసినా.. క్రమంగా బ్యాట్ ఝళిపించాడు. బట్లర్‌తో కలిసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. ఫారూఖీ బౌలింగ్‌లో అప్పర్ కట్‌తో సుదర్శన్ సూపర్ సిక్స్ కొట్టాడు. ఆ తర్వాత తుషార్ బౌలింగ్‌లో స్కూప్‌తో షార్ట్ ఫైన్ లెగ్‌లో సిక్స్ సాధించాడు. అదే ఓవర్లో రెండు ఫోర్లు కూడా కొట్టాడు. మరోవైపు బట్లర్ కూడా బ్యాట్ ఝళిపించడంతో స్కోరు బోర్డు పరుగులు పెట్టింది. సుదర్శన్ 32 బంతుల్లో అర్ధశతకం పూర్తి చేశాడు. కానీ పదో ఓవర్లో తీక్షణ బౌలింగ్‌లో బట్లర్ ఔట్ కావడంతో విలువైన భాగస్వామ్యానికి తెరపడింది. అయినా రాజస్థాన్‌కు పెద్ద సంతోషించడానికేమీ లేకపోయింది. బట్లర్ స్థానంలో వచ్చిన షారుఖ్ ఖాన్ కూడా ధాటిగా ఆడాడు. ఫారూఖీ బౌలింగ్‌లో వరుసగా రెండు ఫోర్లు బాదిన అతడు.. తుషార్ ఓవర్లో సిక్స్ కొట్టాడు. ఆ తర్వాత తీక్షణ వేసిన ఇన్నింగ్స్ 14వ ఓవర్లో వరుసగా 6, 4, 4తో చెలరేగిపోయాడు. కానీ తీక్షణ వేసిన తర్వాతి ఓవర్లో షారుఖ్ వెనుదిరిగాడు. 16వ ఓవర్లో అతడు నిష్క్రమించేటప్పటికి టైటాన్స్ స్కోరు 156. అర్ధశతకం తర్వాత కాస్త నెమ్మదించిన సుదర్శన్.. ఇన్నింగ్స్ 17వ ఓవర్లో వరుసగా సిక్స్, ఫోర్ దంచేశాడు.




**ఐపీఎల్‌లో ఈనాడు**
**బెంగళూరు × ఢిల్లీ**
**వేదిక: బెంగళూరు, రా॥ 7.30**





## బ్యాటింగ్‌లో అహానికి పోను

దిల్లీ: పరిస్థితులకు తగినట్లు బ్యాటింగ్ చేయాలనుకుంటానని, అహానికి పోనని భారత బ్యాటింగ్ స్టార్ విరాట్ కోహ్లి అన్నాడు. ఆధునిక క్రికెట్లో అత్యంత విజయవంతమైన క్రికెటర్లలో ఒకడైన విరాట్.. టీ20 క్రికెట్లో 13 వేల పరుగుల మైలురాయిని అందుకున్న భారత తొలి బ్యాటర్‌గా ఇటీవలే ఘనత సాధించాడు. "బ్యాటింగ్ చేస్తున్నప్పుడు ఎప్పుడూ అహానికి పోను. ఎప్పుడూ ఒకరిని అధిగమించాలని చూడను. ఎల్లప్పుడూ మ్యాచ్ పరిస్థితులకు తగినట్లు అర్థం చేసుకుని, అందుకు తగినట్లు ఆడతా. అందుకు నేను గర్విస్తా. పరిస్థితులు డిమాండ్ చేసినట్లు ఆడతా" అని కోహ్లి అన్నాడు. "నేను మంచి లయలో ఉంటే సహజంగానే ధాటిగా ఆడేందుకు ప్రయత్నిస్తా. ఇంకెవరైనా దూకుడుగా ఆడుతున్నట్లయితే.. వారికి మద్దతిస్తా" అని చెప్పాడు. "రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో తొలి మూడేళ్లలో టాప్ ఆర్డర్‌లో నాకు పెద్దగా అవకాశాలు దక్కలేదు. బ్యాటింగ్ ఆర్డర్‌లో దిగువన వచ్చేవాణ్ని. దాంతో పెద్దగా ఏమీ చేయలేకపోయా. కానీ 2010 నుంచి నిలకడగా ప్రదర్శన చేయడం మొదలెట్టా. 2011 నాటికి నేను రెగ్యులర్ నంబర్.3 గా మారిపోయా. సరిగ్గా అప్పుడే నా ఐపీఎల్ ప్రయాణం ఓ రూపు సంతరించుకోవడం మొదలైంది" అని కోహ్లి అన్నాడు. ఐపీఎల్‌లో 256 మ్యాచ్‌ల్లో కోహ్లి 8 సెంచరీలు సహా 8168 పరుగులు సాధించాడు. ఈ లీగ్‌లో అత్యధిక పరుగుల రికార్డు అతడిదే.

## స్ట్రెచర్‌పై వెళ్లి.. తిరిగొచ్చి సెంచరీ కొట్టి..



**లాహోర్:** వెస్టిండీస్ మహిళల జట్టు కెప్టెన్ హేలీ మాథ్యూస్ బుధవారం తన పోరాట స్ఫూర్తితో క్రికెట్ ప్రపంచం మనసు గెలిచింది. స్కాట్లాండ్‌తో మ్యాచ్‌లో తొడకండరాలు పట్టేయడంతో నడవలేని స్థితిలో స్ట్రెచర్ మీద మైదానం వీడిన ఆమె.. జట్టు కోసం తిరిగొచ్చి మళ్లీ పోరాడింది. విండీస్‌ను విజయానికి అత్యంత చేరువగా తీసుకెళ్లింది. కానీ విజయానికి 12 పరుగులు అవసరమైన స్థితిలో చివరి వికెట్ పడిపోవడంతో హేలీ (114 నాటౌట్‌బీ 113 బంతుల్లో 14ఐ4) అద్భుత పోరాటానికి ఫలితం దక్కలేదు. ఐసీసీ వన్డే ప్రపంచకప్ క్వాలిఫయర్స్‌లో భాగంగా జరిగిన మ్యాచ్‌లో విండీస్ ముందు 245 పరుగుల లక్ష్యం నిలిచింది. హేలీ, జైడా జేమ్స్ (45) రాణించడంతో లక్ష్యం దిశగా సాగిన విండీస్.. తర్వాత వరుసగా వికెట్లు కోల్పోయింది. అయినా ఒక ఎండ్‌లో హేలీ పోరాటం కొనసాగించింది. కానీ 95 పరుగులపై ఉండగా కాళ్లు పట్టేయడంతో ఆమె మైదానాన్ని వీడింది. చికిత్స అనంతరం తిరిగొచ్చి 99కు చేరుకున్న హేలీ.. బ్యాటింగ్ కొనసాగించలేక మళ్లీ పెవిలియన్‌కు వెళ్లిపోయింది. ఆమెను స్ట్రెచర్ మీద తీసుకెళ్లడం గమనార్హం. వెంటనే 9వ వికెట్ పడడంతో హేలీ అంత ఇబ్బందికర పరిస్థితుల్లోనూ తిరిగి బ్యాటింగ్‌కు వచ్చింది. సెంచరీ పూర్తి చేయడమే కాక, ఆలియా అలీన్ (17)తో కలిసి 30 పరుగులు జోడించి జట్టును విజయానికి చేరువగా తీసుకెళ్లింది. కానీ 23 బంతుల్లో 12 పరుగులు చేయాల్సిన స్థితిలో ఆలియా ఎల్బీగా ఔటైపోవడంతో విండీస్‌కు, హేలీకి తీవ్ర నిరాశ తప్పలేదు.



# తమన్నా మరో ప్రత్యేక గీతం

క్రేజీ ఐటమ్ సాంగ్స్‌కి తమన్నా కేరాఫ్ అడ్రస్‌గా మారడం తెలిసిందే. ముఖ్యంగా "జైలర్, స్త్రీ-2" చిత్రాలలో భాటియా చేసిన సాంగ్స్ సదరు చిత్రాలు సాధించిన సంచలన విజయాలలో కీలక పాత్ర పోషించడంతో ఆమె స్పెషల్ సాంగ్స్‌కు క్రేజ్ ఏర్పడింది. ఈ నేపథ్యంలో అజయ్ దేవగన్ "రైడ్-2" చిత్రంలో తమన్నాతో ఓ ప్రత్యేక గీతం చిత్రీకరిస్తున్నారు. మే 1న ఈ చిత్రం విడుదల కానుంది!!



# ప్రతినాయకుల ప్రణయగీతం


హీరో హీరోయిన్లే కాదు... విలన్లు కూడా ప్రేమ పాటలు పాడుకుంటే ఎలా ఉంటుంది? ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచే వినూత్నమైన ఈ ప్రయత్నం మా సినిమాలో చూడొచ్చని చెబుతున్నారు బాబ్జీ. ఆయన దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'పోలీస్ వారి హెచ్చరిక'. సన్నీ అఖిల్, అజయ్ ఘోష్, రవి కాలే, గిడ్డేశ్ ప్రధాన పాత్రధారులుగా నటించారు. బెల్లి జనార్ధన్ నిర్మాత. ఈ చిత్రంలోని ప్రేమ గీతాన్ని ప్రముఖ నటుడు రాజేంద్రప్రసాద్ బుధవారం విడుదల చేశారు. ఇది ప్రతినాయకుల పాడుకునే ప్రేమగీతం కావడం విశేషం. నటుడు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ "విలన్లు పాడుకునే డ్యూయెట్ ఓ కొత్త కాన్సెప్ట్. ఈ సినిమా తర్వాత ఇదొక ట్రెండ్ అవుతుందని నా నమ్మకం" అన్నారు.



# విధ్వంసకర నేలపైకి...

వచ్చే ఏడాది అత్యంత ప్రతిష్ఠాత్మకమైన చిత్రాలు తెలుగు ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. అందులో ఒకటి ఎన్టీఆర్ - ప్రశాంత్ నీల్ కలయికలో రూపొందుతున్న చిత్రం. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ నిర్మిస్తోన్న ఈ సినిమా గురించి ఓ కీలకమైన విషయాన్ని పంచుకుంది చిత్రబృందం. విధ్వంసకర నేలపైకి అడుగు పెడుతున్నారంటూ ఈ నెల 22 నుంచి ఎన్టీఆర్ ఈ సినిమా సెట్లోకి రానున్న సంగతిని బయట పెట్టింది. వచ్చే ఏడాది సంక్రాంతి సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమా చిత్రీకరణ చాలా రోజుల కిందటే ప్రారంభమైంది. ఎన్టీఆర్ లేకుండా, ఇతర తారాగణంపై ప్రశాంత్ నీల్ కొన్ని సన్నివేశాల్ని చిత్రీకరించారు. ఇక ఎన్టీఆర్ అడుగు పెట్టారంటే చిత్రీకరణ మరింతగా ఊపందుకుంటుంది. ఈ సినిమా కోసం ఎన్టీఆర్ ప్రత్యేకంగా సన్నద్ధమయ్యారు. బరువు తగ్గి బాగా నాజూగ్గా కనిపిస్తున్నారు. 'దేవర' తర్వాత ఎన్టీఆర్... 'సలార్' తర్వాత ప్రశాంత్ నీల్ కలిసి చేస్తున్న చిత్రమిది.

లిటిల్ వారియర్... ధైర్యంగా ఉండు: సింగపూర్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో మార్క్ శంకర్ గాయపడటంపై విచారం వ్యక్తం చేశారు అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్. ఈ సంఘటన గురించి తెలిసి ఎంతో బాధపడ్డానని, తను





త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నట్టుగా ఎక్స్ ద్వారా ఓ పోస్ట్‌ని పంచుకున్నారు. లిటిల్ వారియర్, ధైర్యంగా ఉండు... అంటూ మార్క్‌ని ఉద్దేశించి వ్యాఖ్య చేశారు ఎన్టీఆర్. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, ప్రముఖ కథానాయకుడు పవన్‌కల్యాణ్ చిన్న కుమారుడైన మార్క్ శంకర్ సమ్మర్ క్యాంప్‌లో భాగంగా సింగపూర్‌లోని ఓ పాఠశాలలో చేరగా, అందులో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. మంగళవారం పవన్‌కల్యాణ్‌తోపాటు, చిరంజీవి దంపతులు సింగపూర్ బయల్దేరి వెళ్లారు.



# 'ఆ క్షణంలో అమ్మ ఆనందం మాటల్లో వర్ణించలేనిది': కల్యాణ్‌రామ్

"ప్రాణాన్ని పణంగా పెట్టి జన్మనివ్వడంతోపాటు... ఏమీ ఆశించకుండా జీవితాంతం మన కోసమే పరితపిస్తుంది అమ్మ. అలాంటి స్త్రీమూర్తి కోసం ఎంత త్యాగం చేసినా తక్కువే. వాళ్లని గౌరవించుకోవడం, కాపాడుకోవడం మనందరి బాధ్యత. అదే మా సినిమా" అన్నారు కల్యాణ్‌రామ్. ఆయన కథానాయకుడిగా తెరకెక్కిన చిత్రం 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి'. విజయశాంతి ముఖ్య పాత్రని పోషించారు. సయీ మంజ్రేకర్ నాయిక. ఎన్టీఆర్ ఆర్ట్స్‌తో కలిసి అశోక క్రియేషన్స్ పతాకంపై అశోక్‌వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించారు. ప్రదీప్ చిలుకూరి దర్శకుడు. ఈ చిత్రం ఈ నెల 18న ప్రేక్షకుల ముందుకొస్తోంది. 'ముచ్చటగా బంధాలే...' అంటూ సాగే ఈ చిత్రంలోని పాటని బుధవారం రాత్రి చిత్తూరులో విడుదల చేశారు. అజనీశ్ లోక్‌నాథ్ స్వరపరిచిన ఈ పాటని రఘురామ్ రచించారు. హరిచరణ్ ఆలపించారు. వేడుకని ఉద్దేశించి కల్యాణ్‌రామ్ మాట్లాడుతూ "పండగ వచ్చినా, సెలవు వచ్చినా మనం ఆలస్యంగా లేస్తాం కానీ, మనం లేచేసరికి అన్నీ సిద్ధం చేస్తుంటారు అమ్మ. బిడ్డల భవిష్యత్తు కోసం నిరంతరం పనిచేసే అమ్మలకు రుణపడి ఉండాలి. పొరపాటున కూడా వాళ్లపై చికాకు పడకూడదు" అన్నారు. ఈ నెల 12న విడుదలకు ముందస్తు వేడుకని నిర్వహిస్తున్నామని, ఆ వేడుకకి తమ్ముడు ఎన్టీఆర్ హాజరవుతున్నారని చెప్పారు. వేడుకకి హాజరైన విద్యార్థులని ఉద్దేశించి మాట్లాడుతూ కళాశాల జీవితం అత్యుత్తమమైనదని, ప్రతి క్షణాన్ని ఆస్వాదించాన్నారు. అదే సమయంలో బాధ్యతగా ఉండాలని కోరారు. విజయశాంతి మాట్లాడుతూ "విలువలు తెలిసిన మనిషి కల్యాణ్‌రామ్. ఎన్టీఆర్ మనవడు కదా ఆ క్రమశిక్షణ ఎక్కడికిపోతుంది? ఇందులో అద్భుతంగా నటించాడు" అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్యేలు గురజాల జగన్మోహన్, మురళీ మోహన్‌తో పాటు రావూరి వెంకటస్వామి, రావూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నప్పకు కంగ్రాట్స్ చెప్పిన యోగి ఆదిత్యనాధ్



కన్నప్ప టీం యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిసింది. మోహన్ బాబు, విష్ణు, ప్రభుదేవా వంటి వారు యూపీ సీఎంను కలిశారు. కన్నప్ప టీంను యూపీ సీఎం సాదర స్వాగతాలతో ఆహ్వానించారు. యూపీ సీఎం ఆతిథ్యానికి కన్నప్ప టీం ఫిదా అయింది. ప్రముఖ చిత్రకారుడు రమేష్ గొరిజాల గీసిన చిత్రపటాన్ని యూపీ సీఎంకు మోహన్ బాబు బహూకరించారు. అనంతరం కన్నప్ప రిలీజ్ డేట్ పోస్టర్‌ను యూపీ సీఎం ఆదిత్య నాథ్ రిలీజ్ చేసి అభినందించారు.

జూన్ 27న కన్నప్ప చిత్రాన్ని విడుదల చేయబోతున్నారు. అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్ ఫ్యాక్టరీ బ్యానర్లపై మోహన్ బాబు కన్నప్ప సినిమా నిర్మించారు. ముఖేష్ కుమార్ సింగ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో మోహన్ బాబు, మోహన్ లాల్, అక్షయ్ కుమార్, ప్రభాస్ వంటి భారీ తారాగణం నటించిన సంగతి తెలిసిందే!!



# అందుకే జయలలితకు వ్యతిరేకంగా మాట్లాడా

దివంగత ముఖ్యమంత్రి జయలలిత కారణంగా ఒక రోజు రాత్రి తనకు నిద్ర పట్టలేదని ప్రముఖ తమిళ నటుడు రజనీకాంత్ అన్నారు. దివంగత మాజీ మంత్రి, సత్య మూవీస్ వ్యవస్థాపకుడు, నిర్మాత ఆర్.ఎం.వీరప్పన్ తొలి వర్ధంతి సందర్భంగా సత్య మూవీస్ ఓ డాక్యుమెంటరీని విడుదల చేసింది. అందులో ఆర్.ఎం.వీరప్పన్‌తో తమ స్మృతులను ముఖ్యమంత్రి స్టాలిన్, రజనీకాంత్ పంచుకున్నారు. రజనీకాంత్ మాట్లాడుతూ... తనపై అభిమానం చూపిన అతికొద్ది మందిలో ఆర్.ఎం.వీరప్పన్ ఒకరన్నారు. 'బాషా' వందరోజుల వేడుకల్లో బాంబు సంస్కృతి గురించి మాట్లాడానని తెలిపారు. ఆ వేదికపై చిత్ర నిర్మాత, నాటి మంత్రి ఆర్.ఎం.వీరప్పన్ కూడా ఉన్నారని పేర్కొన్నారు. ఓ మంత్రి ఉండగా అలా మాట్లాడకూడదనే స్పష్టత అప్పట్లో తనకు లేదన్నారు. వేదికపై ఉండీ తన వ్యాఖ్యలను అడ్డుకోలేదనే ఆగ్రహంతో ఆయన్ను నాటి ముఖ్యమంత్రి జయలలిత మంత్రి పదవి నుంచి తొలగించారని, తన వల్లే ఇలా జరిగిందని ఆ రాత్రంతా తనకు నిద్రపట్టలేదని తెలిపారు. మరుసటి రోజు ఆయనకు ఫోన్ చేసి క్షమాపణ కోరగా 'ఇదేముందిలే' అంటూ చాలా సింపుల్‌గా తీసుకుని మాట్లాడారని పేర్కొన్నారు. ఈ విషయం గురించి నేరుగా జయలలితతో మాట్లాడతానని చెప్పగా దానికి ఆయన సున్నితంగా తిరస్కరించారని తెలిపారు. ఆమె నిర్ణయం తీసుకుంటే ఎవరి మాటా వినరని, ఆమెతో మాట్లాడి మీ గౌరవాన్ని పోగొట్టుకోవడం నాకు ఇష్టంలేదని చెప్పారని పేర్కొన్నారు. జయలలితకు వ్యతిరేకంగా అప్పట్లో తాను గళం విప్పడానికి పలు కారణాలు ఉన్నా అందులో ఇది ప్రధానమైందని తెలిపారు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,